31 YEARS ANNIVERSARY

www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA



**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com



సంపుటి : 31 సంచిక : 354 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Tuesday, April, 7, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00


## బాసర ఆలయానికి మహర్దశ..

### రూ.225 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన



ఆదిలాబాద్,ఏప్రిల్,6:ఎన్నికలకు ముందు పీపుల్స్‌మార్చ్ పేరుతో డిప్యూ టీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర పిప్రి నుంచే మొదలయిందని... ఇక్కడి ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చిందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాదయాత్ర కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పిప్రిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అ భివృద్ధిపై ఆయన వరాల జల్లు కురిపించారు.



గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలను నిర్బంధించే సంస్కృతి ఉండేదని, కానీ తమ 'ప్రజాపాలన'లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. పార్టీలకుఅతీతంగా, తమ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో కూడా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు.

### జిల్లాలో త్వరలో యూనివర్శిటీ నిర్మిస్తాం

**ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నాం: రేవంత్**
**తమ్మిడిహెట్టి నుంచి ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తాం...**
**ఆదిలాబాద్ జిల్లాలో అతిపెద్ద పారిశ్రామికవాడను ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడి**


త్వరలోనే ఆదిలాబాద్‌కు విమా నాశ్రయం రాబోతోందని, వీలైతే జూన్ 2వ తేదీన దీనికి శిలాఫలకం వేస్తామని ప్రకటించారు. వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నామని, దీని ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తమ్మిడిహెట్టి నుంచి ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని, ఇ ందుకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో త్వరలోనే యూనివర్సి టీని నిర్మిస్తామని, అలాగేబాసర క్షేత్రాన్ని దేశంలోనే గొప్పగా తీర్చిదిద్దుతా మనిహామీ ఇచ్చారు. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ.10వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇ ళ్లుపథకం వేగంగా కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిబం ధనలప్రకారం 2027మార్చి వరకు జిల్లాల సరిహద్దు మార్పులకు అ వకాశం లేదని, ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ వేసి బోథ్ రెవెన్యూ డివిజన్ వంటి డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పారు.




### యూసీసీ, వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై.. అందరూ చర్చిస్తున్నారు : మోదీ

న్యూఢిల్లీ: ఉమ్మడి పౌరస్మృతి, వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి తమ ప్రభుత్వం పాజిటివ్ కోణంలో ఆలోచిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. తమ పార్టీ అమలు చేయాల్సిన ఎజెండాల్లో ఆ రెండూ మిగిలి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే వీటి గురించి దేశ ప్రజలు సీరియస్‌గా ఆలోచిస్తున్నారన్నారు. బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వర్చువల్‌గా కార్యకర్తలను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ పార్టీ వారిని టార్గెట్ చేసిందన్నారు. బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో అనేక బీజేపీ మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. ఆ రాష్ట్రాల్లో హింస అనేది రాజకీయ సంస్కృతిగా మారిందన్నారు. తమ మిషన్ ఇంకా కొనసాగుతోందని, ఉమ్మడి పౌరస్మృతితో పాటు వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి దేశంలో తీవ్ర చర్చ జరుగుతోందని, పాజిటివ్ కోణంలో ముందుకు వెళ్తున్నామన్నారు. వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కింద లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహిస్తారు. ఇక యూసీసీ కింద ఏ మతస్థులవారైనా పెళ్లి, దత్తత లాంటి ఇతర అంశాల్లో అందరికీ ఒకే విధంగా చట్టాన్ని రూపొందించనున్నారు. ప్రతి సవాల్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ కృషి చేస్తున్నట్లు ప్రజలు గుర్తించారని మోదీ అన్నారు.

### అసెంబ్లీ ఎన్నికల వేళ... ప్రింట్ మీడియా యాడ్స్‌పై ఈసీ కఠిన నిబంధనలు




**ప్రింట్ మీడియా యాడ్స్‌పై ఈసీ కొత్త మార్గదర్శకాలు**
**పోలింగ్‌కు ముందు ప్రకటనలకు ప్రీ-సర్టిఫికేషన్ తప్పనిసరి**

న్యూఢిల్లీ, ఏప్రిల్,6: మరికొన్ని రోజుల్లో పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక మా ర్గదర్శకాలు జారీ చేసింది. ఎన్నికల ప్రచారాన్ని స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించే లక్ష్యంతో ప్రింట్ మీడియాలో ఇచ్చే రాజకీయ ప్రకటనలపై కఠిన నిబంధనలు విధించింది. పోలింగ్ రోజు,దానికి ఒక రోజు ముందు ఇచ్చే ప్రకటనలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేసింది. ఈ నిబంధనల ప్రకారం, రాష్ట్ర లేదా జిల్లా స్థాయిలోని మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఏరాజకీయ పార్టీ, అభ్యర్థి లేదా సంస్థ ప్రకటనలు ప్రచురిం చకూడదు. వ్యక్తిగత అభ్యర్థులు, ఇతరులు జిల్లా స్థాయి ఎంసీఎంసీని సంప్రదించాల్సి ఉండగా, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు రాష్ట్ర స్థాయిఎంసీఎంసీ నుంచిఅనుమతి తీసుకోవాలని కమిషన్ స్పష్టంచేసింది. ప్రకటన ప్రచురించాల నుకుంటున్న తేదీకి కనీసం రెండు రోజుల ముందు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

### యూపీఐ దూకుడు...




**2025లో 33 శాతం పెరిగిన లావాదేవీలు..!**

**2025లో 33 శాతం వృద్ధితో 228.5 బిలియన్లకు చేరిన యూపీఐ లావాదేవీలు**
**భారత్ బిల్‌పే ద్వారా చెల్లింపులు 40 శాతం మేర వృద్ధి నమోదు**
**చిన్న వ్యాపారులు సైతం డిజిటల్ చెల్లింపులు స్వీకరించడం పెరిగిందని నివేదిక వెల్లడి...**

**న్యూఢిల్లీ,ఏప్రిల్,6:** భారత్‌లో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ సరికొత్త శిఖరా లను అధిరోహిస్తోంది. 2025 సంవత్సరంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ద్వారా జరిగిన లావాదేవీలు 33శాతం వృద్ధి చెంది 228.5 బిలియన్లకు చేరాయి. ఈ లావాదేవీల మొత్తం విలువ రూ. 299.74 ట్రిలియన్లుగా నమోదైంది. ఈ వివరాలను 'వరల్డ్‌లైన్' సోమవా రం విడుదల చేసిన తన నివేదికలో వెల్లడించింది.
నివేదిక ప్రకారం, వ్యాపారులకు జరిపిన చెల్లింపులు 34 శాతం పెరిగి 143.82 బిలియన్ల కు చేరాయి. మరోవైపు, యూపీఐ సగటు లావాదేవీ విలువ (యావరేజ్ టికెట్ సైజ్)9 శాతం తగ్గి రూ.1,314కు చేరింది. ముఖ్యంగా వ్యాపారుల వద్ద జరిపే చెల్లింపుల సగటు విలువ రూ.592కు పడిపోవడం గమనా ర్హం.గతంలో నగదుతో జరిపిన వీధి వ్యాపారుల వద్ద కొనుగోళ్ల వంటి చిన్న చిన్న చెల్లింపులు కూడా డిజిటల్ పరిధిలోకి వస్తున్నాయని ఇది సూచిస్తోందని నివేదిక పేర్కొంది. డిజిటల్ చెల్లింపుల కోసం మౌలిక సదుపాయాలు కూడా భారీగా పెరిగాయి.
2025లో యూపీఐ క్యూఆర్ కోడ్‌లసంఖ్య 15 శాతం పెరిగి 731.38 మిలియన్లకు చేరింది. "భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ పరిణితిలో కొత్త దశకు చేరుకుంటోంది," అని వరల్డ్‌లైన్ ఇండియా సీఈవో రమేష్ నరసింహన్ తెలిపారు. మరోవైపు, భారత్ బిల్‌పే ద్వారా జరిగే రికరింగ్ చెల్లింపులు గణనీయంగా పెరిగాయి.

### దూసుకుపోయిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లోనూ లాభాలతో కళకళలాడాయి. శాంతి చర్చలతో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టవచ్చన్న సాను కూల అంచనాలు ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ఈ సానుకూల పరిణామాలతో అన్ని రంగాల్లో కొనుగోళ్ల మద్దతు లభించింది. సోమవారం ట్రేడింగ్ ముగిసేసరికి, సెన్సెక్స్ 787 పాయింట్లు లాభపడి 74,106.85 వద్ద స్థిరపడింది. అదేవిధంగా,నిఫ్టీ 255 పాయింట్లు వృద్ధిచెంది 22,968.25 వద్ద ముగిసింది. అమెరికా, ఇరాన్ మధ్య ఘర్షణలకు ముగింపు పలికేందుకు ఒక ప్రతిపాదన సిద్ధమైనట్లు వచ్చిన నివేదికలు మార్కెట్లకు ప్రధాన ఊతమిచ్చాయి. రెండు దశల్లో ఈ ఒప్పందం కుదరనుండగా, 15 ను ంచి 120 రోజుల్లో తుది కాల్పుల విరమణ ఒప్పందంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

### ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం అజిత్ జోగి కుమారుడికి జీవిత ఖైదు..



**- రామావతార్ జగ్గీ హత్య కేసులో అమిత్ జోగికి జీవిత ఖైదు**
**- ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం అజిత్ జోగి కుమారుడే అమిత్ జోగి**

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగి కుమారుడు అమిత్ జోగికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 21ఏళ్ల నాటి రామావతార్ జగ్గీహత్య కేసులో ఆయన్ను దోషిగా తేల్చిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు జీవిత ఖైదు విధించింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన నిర్దోషి తీర్పు ను కొట్టివేస్తూ ఈసంచలన తీర్పును వెలువరించింది. అయితే, హైకోర్టు తీర్పును సవా లు చేస్తూ అమిత్ జోగి సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2003 జూన్ 4న రాయ్‌పూర్‌లో ఎన్సీపీ నేత రామావతార్ జగ్గీ హత్యకు గురయ్యారు. అప్పట్లో అమిత్ జోగి తండ్రి అజిత్ జోగి ముఖ్యమంత్రిగా ఉన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందు జరిగిన ఈ హత్య, రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ఈ కేసులో 2007లో ట్రయల్ కోర్టు, సాక్ష్యాలు సరిగా లేవంటూ అమిత్ జోగిని ని ర్దోషిగా విడుదల చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో కేసును పునర్విచారించిన హైకోర్టు, మార్చి 2నఅమిత్ జోగిని దోషిగా తేల్చింది. "ఈహత్య కుట్రకు అమిత్ జోగినే సూత్రధారి. అప్పటిముఖ్యమంత్రి కుమారుడిగా ఆయనతన హోదాను ఉపయోగించుకున్నారు" అనిహైకోర్టు తనతీర్పులో తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ట్రయల్ కోర్టు తీర్పు చట్టవిరుద్ధమని, వాస్తవాలకు విరుద్ధం గా ఉందని పేర్కొంది.

### బాసర ఆలయంలో మనవడికి.. అక్షరాభ్యాసం చేయించిన సీఎం రేవంత్



బాసర: తెలంగాణ ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి బాసర సర స్వతి అమ్మవారి క్షేత్రంలో తన మనవడు రియాన్ష్ (రుద్రదేవ్)కు అక్షరాభ్యా సం చేయించారు. ముఖ్యమంత్రి ఈరోజు బాసరలో పర్యటించి ఆల య అభివృద్ధి పనులకోసం భూమిపూజ చేశారు. కుటుంబంతో సహా ముఖ్యమంత్రి అమ్మవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం తన మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. బాసర ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్ మహారాజ్... రియాన్ష్ కు పలక బలపంతో అక్షరాభ్యాసం చేయించారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులు, వారి కుమార్తె నైమిశా రెడ్డి దంపతులతో పాటు మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### చమురు ధరలకు రెక్కలు..



**- క్రూడాయిల్ ధరలను భారీగా పెంచిన సౌదీ అరేబియా**
**- అంతర్జాతీయంగా 50 శాతం కంటే ఎక్కువగా పెరిగిన క్రూడ్ ధరలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్,6:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, చమురు ధరలకు రెక్కలు వస్తున్నాయి. తాజాగా సౌదీ అరేబియా క్రూడాయిల్ ధరలను పెంచింది. మే నెలకు గాను బెంచ్ మార్క్ ధర కంటే 19.50 డాలర్ల అధిక ధరకు ఆసియా రిఫైనరీలకు విక్రయిస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దీనితో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు 50 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్న సౌదీ అరేబియా, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులు కొనసాగే అవకాశాలు ఉ ండటంతో క్రూడ్ ధరలను పెంచింది. ఆసియా కొనుగోలుదారులకు సౌదీ ఆరామ్‌కో అధిక ధరకు విక్రయిస్తోందని బ్లూమ్‌బర్గ్ వార్తా కథనం పేర్కొంది.
మేనెలలో చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000బ్యారెళ్ల మేర పెంచడానికి చమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్-ప్లస్ దేశాలు అంగీకరించినట్లు తెలుస్తోంది.
ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో ఒపెక్ కీలక సభ్య దేశాలుచమురు ఉత్పత్తిని పెంచేపరిస్థితుల్లో లేవు. ఒపెక్ సభ్యదేశా లైనసౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఇరాక్ నుంచి చమురు ఎగుమ తులు నిలిచిపోయాయి. క్షిపణి,డ్రోన్‌దాడుల వల్లగల్ఫ్ ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి....

### కోహెడ పండ్ల మార్కెట్ భూములపై సీఎం కన్ను

**సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం**

**కోహెడ పండ్ల మార్కెట్ భూములపై సీఎం కన్నుపడిందని ఆరోపణ**
**భూములు కనిపిస్తే అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం**
**ప్రభుత్వం రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదని విమర్శ..**




కోహెడ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైమాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరా బాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి కన్నుపడిందని ఆరోపించారు.ఎక్కడై నాభూములు కనిపిస్తేచాలు వా టిని అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లాలోని కోహెడ పండ్ల మార్కెట్ స్థ లాన్ని సబితా ఇంద్రారెడ్డి తో కలిసి హ రీశ్ రావు పరిశీలిం చారు.ఈ సందర్భంగా మీడియాతో మా ట్లా డుతూ, ప్రభుత్వాలు రైతుల కోసం పని చేయాలి తప్ప దళారుల కోసం కాదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మార్కెట్ భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని, కోహెడలో ప్రపంచ అతిపెద్ద ఫ్రూట్‌మార్కెట్ కట్టాలని భావించామని తెలిపారు. వెయ్యి కోట్ల రూపా యలతో డీపీఆర్ తయారు చేశామని, వందేళ్లను దృష్టిలో పెట్టుకుని మార్కెట్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.

## సిరిసిల్లలో ఈట్ రైట్ వాకథాన్




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ –06, ప్రజాదర్బార్ ప్రతినిధి : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య అవగాహన పై ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో లిఈట్ రైట్ వాకథాన్‌లి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చెందిన వైద్య, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ కళాశాలల విద్యార్థులతో కలిసి 'ఈట్ రైట్ వాకథాన్' నిర్వహించారు. పోషకాహారం పై రూపొందించిన పోస్టర్లతో ర్యాలీ తీశారు.

## మరవెల్లి లో రాజశేఖర్ (చింటూ) జన్మదిన వేడుకలు ఘనంగా



వట్పల్లి, ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్): వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామంలో తీగుల్లా రాజశేఖర్ (చింటూ) జన్మదిన వేడుకలు స్నేహితులు, గ్రామస్తుల సమక్షంలో ఆనందంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. స్నేహితులు మాట్లాడుతూ, రాజశేఖర్ గ్రామంలో అందరికి అల్లారుముద్దుగా ఉంటూ, ఎప్పుడూ చిరునవ్వుతో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ, అవసరమైనప్పుడు తోడుగా నిలిచే మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు. ఇలాంటి మంచి వ్యక్తి మరెన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవిస్తూ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంగన్న పటేల్, వీరేందర్, మల్లికార్జున్, బస్వరాజు, ప్రవీణ్, మల్లేశం, నూరందయ్యస్వామి,శ్రీకాంత్, అశ్రాఫ్,నవీన్, కన్నా, లడ్డు, కోరే శివ, శ్రీకాంత్,రాకేష్, ఫతే అహ్మద్, జగదీశ్, శ్రీకాంత్,గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 6,ప్రజాదర్బార్: మహమ్మద్ నగర్ మండలంలోని గున్కుల్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాలిస్ వెంకటేశం తండ్రి మాలిస్ ఈశ్వర్ పటేల్ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో సమాచారం తెలుసుకొని సోమవారం మృతుని కుటుంబాన్ని జుక్కల్ మాజీ హన్మంత్ షిండే పరామర్శించారు.అలాగే నిజాంసాగర్ మండలం నర్సింగ్ రావు పల్లి గ్రామానికి చెందిన డిసిసిబి మాజీ డైరెక్టర్ మారెడ్డి మోహన్ రెడ్డి సోదరుడు సుదర్శన్ రెడ్డి అకస్మికంగా మరణించడంతో ఈ విషయం తెలుసుకొని మృతుని కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించి, అధైర్య పడవద్దని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట మహమ్మద్ నగర్,జుక్కల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సాదుల సత్యనారాయణ,బొల్లి గంగాధర్,పిఎసీఎస్ మాజీ చైర్మన్ వాజిద్ అలీ,నాయకులు గైని విఠల్, మనోహర్, మహేందర్,సాయి రెడ్డి,మనీష్ రెడ్డి,మైత్రి సాయ గౌడ్,నరేష్,మల్లారెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం ఎంపీపీ ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం

ఏప్రిల్ 6:(ప్రజా దర్బార్) చిలుకూరు మండలం ఎంపీపీ ఎస్ కొండాపురం ముందు బడిబాట కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల కొండాపురం ప్రధానోపాధ్యాయులు సురగాని లింగయ్య , ఉపాధ్యాయులు ఓరుగంటి నాగేశ్వరావు మరియు అంగన్వాడి టీచర్ భీమేశ్వరి మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది పిల్లలనుబడికి పంపాలని ప్రైవేట్ పాఠశాల కన్నా మెరుగైన సౌకర్యాలు మెరుగైన క్లాస్ రూమ్ బోధన ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత భోజనం అన్ని కూడా ప్రభుత్వం నుంచి వస్తున్నాయి కావున గ్రామస్తులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే పంపాలని కోరడం జరిగిం



# రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీజేపీ 47వ స్థాపన దివస్ ఘనంగా నిర్వహణ



సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 06, ప్రజాదర్బార్: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన పార్టీ స్థాపకులు, మహానేతలకు ఘన నివాళులు అర్పించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ సేవే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన బీజేపీ, సాధారణ కార్యకర్తల శక్తితో దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రారంభంలో కేవలం రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమైన పార్టీ, క్రమంగా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ తన స్థాయిని పెంచుకుందని తెలిపారు. అనంతరం అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పార్టీ తన సత్తాను చాటిందని, ప్రస్తుతం నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అఖండ విజయాలు సాధిస్తూ అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని చెప్పారు. "సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్" అనే సిద్ధాంతంతో అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. చిన్న స్థాయి నుండి ప్రారంభమై ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన బీజేపీ ప్రయాణం ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు, నూతన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల సేవలో ముందుండాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## పవర్ లూమ్స్‌కు క్యాటగిరి -4 బిల్లింగ్ అమలు

### -రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి వెల్లడి



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 06, ప్రజాదర్బార్ ప్రతినిధి :రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పవర్ లూమ్స్ యజమానులకు ఆర్థికంగా ఉపశమనం కలిగించే దిశగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి తెలిపారు. ఇప్పటి వరకు క్యాటగిరి–3లో బిల్లింగ్ అవుతున్న పవర్ లూమ్స్‌లో, 25 హెచ్‌పీ కన్నా తక్కువ లోడ్ విని యోగించే యూనిట్లను ఇకపై క్యాటగిరి --4లో బిల్లింగ్ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా సుమారు 600 పవర్ లూమ్స్ యజమానులకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుతుందని ఆయన వివరించారు. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఇది పెద్ద ఊరటనిస్తుందని పేర్కొన్నారు. పవర్ లూమ్స్ యజమానుల విజ్ఞప్తులను, అలాగే మల్టీఫుల్ సర్వీసులు, సిక్ ఇండస్ట్రీల పరిస్థితులను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. క్యాటగిరి --×ఎలో బిల్లింగ్ అమలు చేయడం వల్ల విద్యుత్ చార్జీలు గణనీయంగా తగ్గుతాయని, నెలవారీ బిల్లులో 60 శాతం వరకు బిల్లింగ్ తగ్గే అవకాశం ఉందని ఆయన తెలిపారు. దీని ద్వారా పవర్ లూమ్ పరిశ్రమకు ఊతం లభించి, ఉత్పత్తి వ్యయాలు తగ్గడంతో పాటు పరిశ్రమలు తిరిగి స్థిరపడేందుకు దోహదపడుతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి గాంచినదిగా పేర్కొంటూ, ఈ రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. పరిశ్రమల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అదేవిధంగా అర్హత గల పవర్ లూమ్స్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ యూనిట్లను క్యాటగిరి లోకి మార్పు చేసుకోవాలని సూచించారు. సంబంధిత వివరాల కోసం సమీప విద్యుత్ కార్యాలయాలను సంప్రదించాలని కోరారు.వినియోగదారులకు మెరుగైన, సరసమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి స్పష్టం చేశారు.

## సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమల అభివృద్ధికి పూర్తి మద్దతు

### క్షేత్రస్థాయిలో పరిశీలించిన టీజీఎస్పీడీసియల్ సీఎండీ వరుణ్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 06, ప్రజాదర్బార్ ప్రతినిధి :రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పవర్‌లూమ్ పరిశ్రమల అభివృద్ధికి విద్యుత్ శాఖ పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తుందని టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సిరిసిల్ల పర్యటనలో భాగంగా ఆయన స్థానిక పవర్‌లూమ్ (విద్యుత్ మగ్గాల) పరిశ్రమను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మగ్గాల పనితీరు, విద్యుత్ వినియోగ విధానం, ఉత్పత్తి ప్రక్రియలను స్వయంగా పరిశీలించిన సీఎండీ, పరిశ్రమలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ద్వారా విద్యుత్ ఆదా సాధించడంతో పాటు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే అవకాశాలపై అధికారులతో చర్చించారు. తరువాత నేతన్నలతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన వరుణ్ రెడ్డి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ముఖ్యంగా విద్యుత్ రాయితీలు, లో- ఓల్టేజ్ సమస్యలు నిరం తర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై కార్మికులు తమ విన్నపాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన సీఎండీ, విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేతన్నల సంక్షేమం పట్ల కట్టుబడి ఉన్నామని , పరిశ్రమలకు అవసరమైన నాణ్య మైన, నిరంతర విద్యుత్ సరఫరాను అందించడం టీజీఎస్పీడీసియల్ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న ఆయన, నేతన్నల జీవనోపాధి మెరుగుదలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఆరోగ్యకర జీవనానికి "ఈట్ రైట్ - వాక్" ర్యాలీ:జిల్లా కలెక్టర్

ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా ఈట్ రైట్ – వాక్ కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు వద్ద నుంచి హైదరాబాదు రోడ్డు నందు లైఫ్ కేర్ ఆసుపత్రి వరకు ఈట్ రైట్ – వాక్ ర్యాలీని చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.శారీరక ఆరోగ్యం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని,ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండి,పండ్లు, కూరగాయలు,ధాన్యాలు వంటి సహజ ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ర్యాలీలో అధికారులు,వైద్య సిబ్బంది, విద్యార్థులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతిలో ప్లకార్డులు పట్టుకొని "ఈట్ రైట్ -- లివ్ హెల్తీ" వంటి నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో





డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు,ఆహార భద్రత అధికారి సుధీర్,ఫుడ్ ఇన్స్పెక్టర్ వినీల్ కుమార్,విద్యా శాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి,డా. అశోక్ కుమార్,డా.కమల్ హాసన్,ఎంఈఓ, ఉపాధ్యాయులు,పీఈటీలు, ఏఎన్ఎంలు,ఆశాలు,ఆరోగ్య శాఖ సిబ్బంది,హోటల్ ఓనర్లు,రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ మాజీ సర్పంచ్ పామ్ ఆయిల్ తోటకు నిప్పు



గోవిందరావు పేట, ఏప్రిల్ 6, (ప్రజాదర్బార్): మండలంలోని రాంనగర్ గ్రామ మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్‌కు చెందిన పామాయిల్ తోటకు గుర్తు తెలియని దుండగులు నిప్పంటించారు. విషయం తెలుసుకున్న గోవిందరావుపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్ తోటను పరిశీలించగా, మోటరు, డ్రిప్ పైపులు, షాటరు మొక్కలు పూర్తిగా కాలిపోయాయి. దీనివల్ల రైతుకు సుమారు మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా. నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, హార్టికల్చర్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత రైతు మోహన్ రాథోడ్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దారావత్ రాకేష్, మండల మీడియా కన్వీనర్ ఉట్ల పృథ్వీరాజ్, మలేష్ గౌడ్, సర్పంచ్ గాంధీ, సర్పంచ్ సీతారాం, వ్యగా, పున్నం రవి పాల్గొన్నారు.

## బీజేపీ కౌన్సిలర్లను సన్మానించిన వడ్ల నందు



వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్05(ప్రజాదర్బార్)వికారాబాద్ మున్సిపల్ లో బీజేపీ నుంచి గెలుపొంది,ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లను బీజేపీ వికారాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ,దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు సన్మానించారు.వికారాబాద్ మున్సిపల్ కౌన్సిల్ లో ప్రమాణ స్వీకారం చేసిన 4గురు వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు వరుసగా 33 వ వార్డు కౌన్సిలర్,బిజెపి కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అనిల్ యాదవ్,5 వ వార్డ్ కౌన్సిలర్ స్రవంతి శ్యామ్ రెడ్డి,24 వ వార్డ్ కౌన్సిలర్ రుచిత సాయి చరణ్ రెడ్డి,28 వ వార్డు కౌన్సిలర్ లావణ్య సురేందర్ ను వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా వడ్ల నందు మాట్లాడుతూ....వికారాబాద్ పట్టణ ప్రజలు బీజేపీ నాయకుల పై నమ్మకం పెట్టుకున్నారని అన్నారు. పట్టణ ప్రజల సమస్యలను,వాటి పరిష్కారానికి కౌన్సిలర్లు కృషి చేయాలని సూచించారు.అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి కౌన్సిల్ లో మాట్లాడి ప్రజల తరపున పోరాడాలని సూచించారు.బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి,మల్లా రెడ్డి,నర్సిములు,రాంచందర్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పచ్చిమట్ల నరేంద్ర గౌడ్ జన్మదిన వేడుకలు



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 6, భగత్ సింగ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పచ్చిమట్ల నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు భగత్ సింగ్ నగర్ కాలనీ సంక్షేమం సంఘం కార్యాలయం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు పాల్గొని శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో, మాజీ వైస్ చైర్మన్ తంగా లక్ష్మారెడ్డ, ప్రధాన కార్యదర్శి సుంకూరి ప్రతాపరెడ్డి, యువ నాయకులు మద్దాపురం శ్రీకాంత్ గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

టేకులపల్లి ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్ ): భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి టేకులపల్లి మండల అధ్యక్షుడు తేజావత్ శంభూ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ 1980లో భారతీయ జనతా పార్టీ ప్రారంభించిన నుండి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అంచలంచెలుగా ఎదిగి నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తివంతమైన పార్టీగా ఎదిగిందన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గం నాయకులు బోడ పూన్య నాయక్,పార్టీ సీనియర్ నాయకులు ద్రావ్ సింగ్,సత్యం, చిక్కా వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, నాగేందర్,రాందాస్,గంగా ,తదితరులు పాల్గొన్నారు



# ఈట్ రైట్ వాక్" కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విజయవంతంగా నిర్వహణ

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్




మహబూబాబాద్ ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్): ఈట్ రైట్ వాక్ కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి' ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు నిర్వహించే ఆరోగ్య వారంలో భాగంగా మొదటి రోజు సోమవారం ప్రజల్లో సురక్షిత ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై అవగాహన, మరియు ఆహార భద్రత ప్రమాణాల అమలు పట్ల చైతన్యం కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో "ఈట్ రైట్ వాక్"కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి రవి రాథోడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం కళాకారుల బృందం ఆరోగ్య భద్రత పై పాటలు పాడుతూ డప్పు చప్పుళ్లతో పట్టణ కేంద్రంలోని జిల్లా కోర్టు వద్ద ప్రారంభమై ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (GGH), మహబూబాబాద్ వరకు సాగింది.

ఈ వాక్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం:- ఆహార భద్రత నిబంధనల అమలు బలోపేతం చేయడం.- ఆహార ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడం- సురక్షితమైన, శుభ్రమైన మరియు పోషకాహారపు అలవాట్లను ప్రోత్సహించడం.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రజలకు శుభ్రమైన ఆహారం తీసుకోవడం, ఆహార పదార్థాల నిల్వ, వంటలో పరిశుభ్రత పాటించడం, కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాలను వాడకూడదని, పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే, ప్రజలు లైసెన్సు కలిగిన మరియు పరిశుభ్రమైన ఆహార కేంద్రాల నుంచే ఆహారం కొనుగోలు చేయాలని, ఆహార భద్రతపై అనుమానాలు ఉన్నచో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. "ఈట్ రైట్" వంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించడంలో సమాజంలో సురక్షిత ఆహార సంస్కృతిని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు డాక్టర్ జగదీశ్వర్, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేంద్ర, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తమ్ ఎంపిహెచ్ఈఓ లు శ్రీనివాస్, కేఎల్ఎన్ స్వామి, తోట శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ లు రాజేందర్, శ్రీహరి, జిల్లా పౌర సంభందాల అధికారి కళాకారుల బృందం, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, ట్రైబల్ వెల్ఫేర్ పాటశాల విద్యార్థినీలు, స్టానిక అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి నూతన దిశ

## ఆధునిక యంత్రాలతో రైతుల అభివృద్ధి సాధ్యం

### జిల్లేడు వెంకటేష్ కొత్త ట్రాక్టర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కొందుర్గు ఏప్రిల్ 06(ప్రజాదర్బార్):-ఉమ్మడి కొందుర్గు మండలంలోని జిల్లేడు గ్రామంలో వ్యవసాయ రంగానికి నూతనోత్సాహాన్ని తీసుకొచ్చే కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పడకంటి వెంకటేష్ ఇటీవల కొనుగోలు చేసిన ఆధునిక సౌకర్యాలతో కూడిన కొత్త ట్రాక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అంజయ్య యాదవ్, రైతులు కాలానికి అనుగుణంగా మారుతూ ఆధునిక యంత్రాలను వినియోగించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ట్రాక్టర్లు వంటి యంత్రాలు రైతుల శ్రమను తగ్గించడమే కాకుండా, తక్కువ సమయంలో ఎక్కువ పనిని పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వ్యవసాయంలో సాంకేతికతను అంగీకరించడం ద్వారా దిగుబడులు పెరిగి, రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్త ట్రాక్టర్ కొనుగోలు చేసిన వెంకటేష్‌కు అభినందనలు తెలియజేసిన ఆయన, ఈ వాహనం ద్వారా వ్యవసాయ పనులు మరింత సులభతరం అవుతాయని, గ్రామంలో ఇతర రైతులకు కూడా ఇది ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు అభివృద్ధి చెందితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్




కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్ పిల్లి శారద శేఖర్, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, జూపల్లి శంకర్, చెట్ల నరసింహా, మాజీ సర్పంచ్ రాజరామేశ్వర్ రెడ్డి, నాయకులు కుమార్ గౌడ్, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ శ్రేణులు, స్థానిక రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై వెంకటేష్‌ను అభినందించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. కొత్త ట్రాక్టర్ ప్రారంభం గ్రామంలో వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోసినట్టుగా కనిపించింది.

# రక్తదానం చేద్దాం -- ప్రాణదాతలు అవుదాం

## - ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం



కొందుర్గు ఏప్రిల్ 06(ప్రజాదర్బార్):-ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొందుర్గు పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాలు విశేషంగా నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా మహాదేవ్‌పూర్ గ్రామ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. "రక్తదానం చేద్దాం -- ప్రాణదాతలు అవుదాం" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన పొందింది. ఈ రక్తదాన శిబిరానికి కొందుర్గు, చౌదరిగూడెం మండలాల నుండి పెద్ద సంఖ్యలో యువకులు, నాయకులు, నవీన్ రెడ్డి అభిమానులు తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సమాజానికి అవసరమైన సమయంలో రక్తం అందించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని భావించి ముందుకు వచ్చిన వారి సేవాభావం ప్రశంసనీయం. ఈ సందర్భంగా ఉత్తరాస్ పల్లి ఉప సర్పంచ్ అలిమ్ బాయ్ స్వయంగా రక్తదానం చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి హాని ఉండదని, ఇది ఆరోగ్యానికి కూడా మంచిదేనని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జన్మదినాలు, ప్రత్యేక సందర్భాలను ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాట్లాడిన అనూష రవీందర్ రెడ్డి, ఎంఎల్సీ నవీన్ రెడ్డి సేవాస్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కొరతతో ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు కనిపిస్తున్నాయని, అలాంటి పరిస్థితులను నివారించేందుకు రక్తదానం అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువత ముందుకు వచ్చి నిరంతరం రక్తదానం చేయాలని కోరారు. రక్తదాన శిబిరంలో వైద్య బృందం ప్రత్యేక ఏర్పాట్లు చేసి, దాతలకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంది. రక్తదానం చేసిన వారికి పండ్లు, పానీయాలు అందజేసి, వారి సేవలను అభినందించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదినాన్ని సేవా దృక్పథంతో జరుపుకోవడం సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందించింది.

# నాగులవంచ గ్రామంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ జెండా అవిష్కరణ

చింతకాని ప్రజాదర్బార్ ఏప్రిల్ 06...(ప్రతినిధి) ఈరోజు చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు కొండా గోపి చేతుల మీదగా ఘనంగా జండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండా గోపి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తారీఖున బీజేపీ పార్టీ ఆవిర్భవించిందని,పండిత్ దీన్ దయళ్ ఉపాధ్యాయ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ లాంటి పెద్దలు పార్టీ వ్యవస్థాపకులుగా ఉండి పార్టీ నిర్మాణం చేసి, సిద్ధాంతాలకు కట్టుబడి వారి జీవితాలను త్యాగాలుచేసి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని, 1984 లో మొట్టమొదటిసారిగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ కేవలం 2 స్థానాలు మాత్రమే గెలుచుకుని,1996-2004 మధ్యకాలం లో అటల్ బిహారి వాజ్పేయి మరియు అద్వానీ నాయకత్వంలో 1996లో 13 రోజులు పాటు, 1998లో 13నెలలు పాటు, 1999లో పూర్తి కాలం మూడుసార్లు కేంద్రంలో అధికారాని చేపట్టిందని, ఆ తర్వాత నరేంద్ర మోడీ నాయకత్వంలో 2014 నుండి వరసగా స్పష్టమైన మెజారిటీతో అధికారంలో ఉంటూ దేశ సమగ్రతను కాపాడుతూ దేశం కోసం, ధర్మం కోసం అను నిత్యం పనిచేస్తూ ఈరోజు ప్రపంచ దేశంలోనే మోడీ నేత్రుత్వంలో అసాధ్యం కానీవి కూడా సుసాధ్యం చేస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పతంగా నిలబెడుతున్నారని, అదేవిధంగా బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు



క్రమశిక్షణతో ఉంటూ, బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ సిద్ధాంతాలకి కట్టుబడి ఉండాలని, బిజెపి పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క సామాన్య కార్యకర్తలకి పార్టీలో భవిష్యత్తు ఉంటుందని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు ఇమ్మడి సత్యనారాయణ, గోదా మంగయ్య, సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను, మద్దినేని వెంకటేశ్వర్లు, చెన్నూరి నాగచారి, జిల్లా కౌన్సిలర్ నెంబర్ ఆవులూరి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సిద్దు మియా, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, వేముల ఎల్లయ్య, దేశిన్ని గోపాల్ రావు, బల్లి పిచ్చా రావు, చింతల తాతారావు,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లిలో బీజేపీ స్థాపన దివస్ వేడుకలు



తంగళ్ళపల్లి, ఏప్రిల్ 06(ప్రజా దర్బార్):భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దివస్ సందర్భంగా తంగళ్ళపల్లి పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు పార్టీ జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ స్థాపకులు మరియు మహానేతలకు నివాళులు అర్పించారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన బీజేపీ, ప్రారంభ దశలో తక్కువ స్థాయి నుంచి ప్రారంభమై, క్రమంగా ప్రజల మద్దతుతో దేశ రాజకీయాల్లో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ తన ప్రభావాన్ని చాటగా, ప్రస్తుతం నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా విజయాలను సాధిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. "సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్" అనే సిద్ధాంతంతో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటికల రాజు, కోసిని వినయ్, ఇటుకల మహేందర్ యాదవ్, బొల్లగం భాస్కర్ గౌడ్, బక్కశెట్ రాజేందర్ రెడ్డి, మల్ల నర్సింగం, కర్నె గణేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ సంస్కృతిక సమైక్య తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభలను జయప్రదం చేయండి...



కారేపల్లి, ప్రజాదర్బార్ ఎప్రిల్ 6:ఈ నెల పది, పదకొండు తారీకులలో హైదరాబాదులో జరుగు అరుణోదయ సంస్కృతిక సమైక్య తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని అరుణోదయ రాష్ట్ర నాయకులు పరకాల లక్ష్మక్క ఖమ్మం జిల్లా కార్యదర్శి కిషన్ అన్నారు.. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు అరుణోదయ సంస్కృతిక సమైక్య తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం ఖమ్మం జిల్లా లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో వాల్ పోస్టులను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయుధ తెలంగాణ పోరాటం నక్సల్బరీ శ్రీకాకుళ గోదావరి లోయ ప్రతిఘటన అనేక పోరాటాలలో తన ఆట పాట కళారూపాలతో అనేక రూపాలలో దోపిడీకి గురి అవుతున్న అణగారినఅన్ని వర్గాల మట్టి మనుషులను నిద్ర లేపి చైతన్యపరిచి ప్రజా ఉద్యమాలకు పోరాటాలకు పాట ఇరుసులాగా నిలబడిందని కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి బండి యాదగిరి అరుణోదయ వ్యవస్థాపకులు భీష్మాచార్యులు తాత కానూరు వెంకటేశ్వరరావు గారు అరుణోదయ రామారావు గారు పల్స బిక్షం వై వెంకన్న, అన్వేషి కోడి శ్రీరాములు సుబ్బారావు అమరుల పోరాటాల పాటల స్ఫూర్తితో తన 52 సంవత్సరాల వసంతాల నింపుకొని అనేకమంది ప్రజా అమర కళాకారులను వారి త్యాగాలను తలచుకుంటూ కళ కళ కోసం కాదని ప్రజల కోసమని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకుంటూ హైదరాబాదులో జరుగు రాష్ట్ర మహాసభలలో కవులు కళాకారులు అభ్యుదయవాదులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమస్య జిల్లా నాయకులు వై జానకి, సంగక్క, జ్యోతి, రజిని , రజియా బేగం, పద్మ, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసినజిల్లా కలెక్టర్ అంకిత్...

భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 6 ప్రజాదర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదా మును జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాములో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు,పర్యవేక్షణ విధానాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతినెలా నిర్దిష్టంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ప్రక్రియలో భాగంగా గోదాములోని భద్రతా ప్రమాణాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. తనిఖీలో భాగంగా సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించిన కలెక్టర్,కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థలను స్వయంగా పరిశీలించారు.అన్ని కెమెరాలు నిరంతరం సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని,ఎటువంటి లోపా లు ఉన్నా వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు.గోదాం పరిసర ప్రాంతాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.అనుమతి లేకుండా ఎవరినీ




గోదాములోకి అనుమతించకూడదని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వ హించాలని స్పష్టం చేశారు.అనంతరం గోదాం తనిఖీకి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు.ఈ తనిఖీలో ఎన్నికల సూప రింటెండెంట్ రంగ ప్రసాద్,ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మదనాపురం గ్రామం గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి రథోత్సవం ఘనంగా..!

చింతపల్లి, ఏప్రిల్ 06 ప్రజాదర్బార్ చింతపల్లి మండలంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం వేళల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అద్భుతంగా అలంకరించారు. అనంతరం ఉత్సవ మూర్తులను రథంపై ప్రతిష్ఠించి గ్రామ వీధుల్లో ఘనంగా ఊరేగించారు. భక్తులు "జై నరసింహ స్వామి" అంటూ నినాదాలు చేస్తూ రథాన్ని లాగి తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. మహిళలు హారతులు సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందారు. చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని మరింత వైభవంగా మార్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి సేవలు అందించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేయగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**రుపీక్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్**

45/బి, శుభం కాంప్లెక్స్, 1 ఎ మెయిన్, జే పీ నగర్ మూడవ ఫేజ్, బెంగళూరు - 560078

**బంగారం వేలం పాట నోటీసు**

రుణగ్రహీతలు మరియు ప్రజలకు తెలియ జేయడం ఏమనగా: క్రింద పేర్కొన్న రుణ ఖాతాలను రుణగ్రహీతలు బకాయిలు చెల్లించనందున వేలం వేయబడుచున్నది

LOS ID: **12011458**

వేలం తేదీ **[20/04/2026]** వేలం చిరునామా: **స్ట్రీట్ నం. 2, ఆర్‌కే నగర్, మల్కాజిగిరి**

ప్రకటించిన తేదీన వేలం జరగకపోతే, రూపీక్ తదుపరి నోటీసు లేకుండానే తర్వాత తేదీలలో ఈ-వేలం/ప్రైవేట్ అమ్మకాన్ని నిర్వహించే హక్కు కలిగి ఉంటుంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి - 1800 419 8000

**Sd/- అధీకృత అధికారి** **రుపీక్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్**

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 6 ప్రజాదర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను,విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్,అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.మొదటగా ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతు న్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి,అందుతున్న చికిత్స, వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు.రోగుల కు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఔట్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఒక వృద్ధుడు తనకు ఎవరూ లేరని, ప్రమాదంలో కాలు కోల్పోయినట్లు తెలి యజేస్తూ సహాయం కోరగా కలెక్టర్ సాను కూలంగా స్పందించారు.వెంటనే సంబంధిత అధి కారులకు ఆ వృద్ధుడి పూర్తి వివరాలు సేకరించి, కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తర లించి అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇన్‌పేషెంట్ విభాగంలో వడదెబ్బ కేసులు నమోదవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యల లో భాగంగా మండల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎంపీడీ వోకు ఆదేశించారు.ఇప్పటికే ఆలస్యమైనందు కు కారణాలు అడిగి తెలుసుకుని, తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఆసుపత్రి లో ఔషధ నిల్వ గదిని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన ఔషధాల వివరాలు మరియు వాస్తవ నిల్వలను సరిపోల్చి పరిశీలించారు. ఔషధాల నిల్వలు సరిపడా ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులను ప్రశ్నించారు.ప్రభుత్వ ఆసుప త్రుల్లో ఉన్న మందులు ఎంతో విలువైనవి అని , వాటిని పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని, బహిరంగ మార్కెట్లో విక్రయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు.సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను కూడా తనిఖీ చేసిన కలెక్టర్, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు, వారి బాధ్యతలు, సేవల సమయపాలనపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని,నిర్లక్ష్యం సహించబో మని హెచ్చరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించే ముఖ్య కేంద్రాలని, ఇక్కడ అందించే సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.వైద్య సిబ్బం ది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రోగులకు సమయానుకూలంగా సేవలు అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన అన్ని ఔషధాలు, వైద్య పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.వేసవి కాలంలో వడదెబ్బలు,నీరసం వంటి సమస్యలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని,ప్రజలకు తగిన జాగ్ర త్తలు సూచించాలని అధికారులను ఆదేశించా రు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, మెడికల్ అధికారి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోనెలకొన్నసమస్యలుపరిష్కరించకపోతే

# ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోగ్రామాల్లో నెలకొన్నటువంటి సమస్యలన్నిటిని ప్రభుత్వం సర్వ తీసుకొని పరిష్కరించకపోతేపెద్దఎత్తున ఉ ద్యమాలను ఉధృతం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని హెచ్చరించారు నేడిక్కడ కోడేరు మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ గడపగడపకు సిపిఐ అనే రాష్ట్రస్థాయి కార్యక్రమాలను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు అర్హులైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందక పెంచెను ప్రభుత్వ ఇస్తావా అన్న సంక్షేమ పథకాలు ఇవేవీ అందాకా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని వాటిని ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు పరిష్కరించకపోతే అవి ఎలా పరిష్కారం అవుతాయని ఆయన ప్రశ్నించారు త్వరలో సిపిఐ ఆధ్వర్యంలో ఈ సమస్యల నీటిపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు కోడేరు మండలంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ప్రజా సమస్యలు తీష్ట ఏసి ఉన్నాయని వాటిని ప్రభుత్వాలు ఏ వచ్చిన పరిష్కరించే చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన విమర్శించారు 100 సంవత్సరాల ఉద్యమ చరిత్ర కలిగిన సిపిఐ ఈ మండల ప్రాంతంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమం చేపడుతున్నామని ఆయన వివరించారు గ్రామాల్లో ప్రస్తుత వేసవికాలంలో మంచినీటి ఇతర వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ అధికారులు దీనిపై దృష్టి సాధించాలని ఆయన కోరారు ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ద్వారా గడిచిన వారం రోజుల నుండి సిపిఐ విస్తరంగా జిల్లా అంతా తిరుగుతుందని ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు కోడేరు మండల కేంద్రంలో కూడా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు 100 సంవత్సరాల సిపిఐ ఈతరం యువతి యువకుల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని ఫయాజ్ వివరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి సింగోటం మాజీ సర్పంచ్ ఆర్ ఇందిరమ్మ సిపిఐ కోడేరు మండల కార్యదర్శి తప్పెట కిరణ్ కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు తుమ్మల శివుడు మండల నాయకులు ఎండీ యూసుఫ్ ఎండి జావిద్ బాలస్వామి శివమ్మ తప్పెట లెనిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నవభారత నిర్మాణమే నరేంద్ర మోడీ లక్ష్యం

### - బిజెపి రాష్ట్ర పూర్వ కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి-ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, బైక్ ర్యాలీ, జెండావిష్కరణ



తొర్రూరు ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్): నవభారత నిర్మాణమే బిజెపి పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని బిజెపి రాష్ట్ర పూర్వ కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. భారతీయ జనతాపార్టీ (బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తొర్రూరు రూరల్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో బీజేపీ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక శివాజీ చౌక్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బీజేపీ జెండావిష్కరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర పూర్వ కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో కార్యకర్తల,నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై,ఏకాత్మతా మానవతా వాదం,అంత్యోదయ సిద్ధాంతాలు ఆలంబనగా, క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష,అంకిత భావానికి, ప్రతిరూపమై, దేశాభివృద్ధి మంత్రంలో నిరంతరం నిమగ్నమై నేడు ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ కార్యకర్తలుగా అందరికీ గర్వ కారణం అని,నవ భారత నిర్మాణం లో ప్రతీ ఒక్కరూ విధిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వాజ్ పాయ్, అద్వానీ ల చేతిలో పురుడోసుకున్న బీజేపీ నేడు నరేంద్ర మోడీ,అమిత్ షా ల సమర్థవంతమైన నాయకత్వం లో దేశంలో మూడోసారి అధికారంలో కొనసాగుతూ ఇరవై రెండు రాష్ట్రాల్లో బీజేపీ తన మిత్ర పక్షాలతో అధికారంలో కొనసాగుతూ రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సర్వ శక్తులు ఒడ్డి క్రృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుండా సురేష్,కార్యక్రమ కన్వనర్ ఊర కేశవ్, వార్డు మెంబర్స్ గంధం యాకమ్మ,పురాణపు బూబా మహేష్,సిరిపాటి స్వామి, కడెం పాండు, కిన్నెర రాజ్ కుమార్,సిరిపాటి మహేష్,ఆకాశ్, గురుస్వామి, భద్రయ్య,లాలయ్య, సైదులు ప్రభాకర్, యాదమ్మ,సాయి గణేష్,వెంకన్న మహేందర్, గట్టు సుమలత, కిన్నెర నాగేష్, కిన్నెర శ్రీనివాస్.,.తదితరులు పాల్గొన్నారు.

## దేశ సేవే ప్రధాన లక్ష్యంగా

# ఆవిర్భవించిన పార్టీ బిజెపి

### - జిల్లా ఉపాధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి- ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం




జిన్నారం, ఏప్రిల్ 6 (ప్రజాదర్బార్): దేశసేవే ప్రధాన లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైనవి జిన్నారంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అసెంబ్లీ మాజీ కన్వీనర్ నర్సింగ్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు వంగేటి ప్రతాప్ రెడ్డి, జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్పేయి, ఎల్.కే. అద్వానీ లాంటి మహనీయుల నాయకత్వంలో స్థాపించబడిందని గుర్తు చేశారు.1984లో జరిగిన తొలి సాధారణ ఎన్నికల్లో కేవలం రెండు స్థానాలు గెలుచుకున్న బీజేపీ, రామ జన్మభూమి ఉద్యమంతో 1989లో 75 సీట్లు సాధించి జాతీయ రాజకీయాల్లో ప్రభావాన్ని చూపిందని తెలిపారు. అనంతరం 1996లో దేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించిందని, 1996, 1998, 1999 సంవత్సరాల్లో అటల్ బిహారీ వాజ్పేయి మూడు సార్లు ప్రధానిగా సేవలందించినట్లు పేర్కొన్నారు. 2014 నుండి నరేంద్ర మోడీ ప్రధానిగా కొనసాగుతూ దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని అన్నారు.

దేశ సేవే ప్రధాన లక్ష్యంగా, భారత జాతి గౌరవాన్ని కాపాడే సంకల్పంతో బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని నాయకులు తెలిపారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిన్నారం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించగా, మండల వ్యాప్తంగా ప్రతి ఇంటిపై కాషాయం జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజిరెడ్డి, కౌన్సిలర్లు స్వప్న రాజేందర్ రెడ్డి, బ్యాగరి వెంకటేష్, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పి. మధుసూదన్ రెడ్డి, కొరివి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సూక్కల్ బస్సులు ఫిట్నెస్ కలిగి ఉండి.. నైపుణ్యం ఉన్న డ్రైవర్లు మాత్రమే నడపాలి

### దంతాలపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పిల్లల రాజు




దంతాలపల్లి ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్): పాఠశాలలు కళాశాలల నడిపే బస్సులు ఫిట్నెస్ కలిగి ఉండి నైపుణ్య ఉన్న డ్రైవర్లను మాత్రమే డ్రైవర్లుగా నియమించుకోవాలని దంతాలపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పిల్లల రాజు అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రైవేటు స్కూలు కళాశాలల బస్సుల ఫిట్నెస్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థుల భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమంలో, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లతో సమన్వయం చేసుకుని బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల అర్హతలు మరియు వాహనాల భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా డ్రైవర్లకు బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే బస్సులకు సంబంధించిన అవసరమైన పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు, ఇన్సూరెన్స్, పర్మిట్ తదితర అంశాలను కూడా అధికారులు పరిశీలించారు. విద్యార్థులు ప్రయాణించే బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

# ఘనంగా బీజేపీ 47 వ ఆవిర్భావ దినోత్సవం -- కాటేదాన్‌లో పలు చోట్ల పార్టీ జెండా ఆవిష్కరణ



రాజేంద్రనగర్ ఏప్రిల్ 06(ప్రజాదర్బార్)భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయం ఆవరణలో అలాగే బాబుల్ రెడ్డి నగర్,మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు పి.రాజగోపాల్ గౌడ్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.

అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై, దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాలతో బీజేపీ ఎదిగిందని తెలిపారు.అటల్ బిహారీ వాజపేయి, ఎల్.కే.అద్వానీ వంటి అగ్రనేతల మార్గదర్శకత్వంలో పార్టీ బలపడిందని,ప్రస్తుతం అమిత్ షా,జేపీ నడ్డా నాయకత్వంలో ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని పేర్కొన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్‌ను విశ్వగురువుగా నిలిపే దిశగా బీజేపీ కృషి కొనసాగుతోందని అన్నారు.పార్టీ కార్యకర్తలు,అభిమానులు, మద్దతుదారులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నరగూడెం మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్,విజయ్ కుమార్, సీనియర్ నాయకులు జోగిరవి,రావుల భాస్కర్, బొమ్మరాజు నరసింహ,డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు వినయ్ రెడ్డి,మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్, సీనియర్ నాయకులు అడికే మహేందర్,సంతోష్ గౌడ్,బల్ల శ్రీనివాస్,శంకర్ రెడ్డి,వల్లూరి శ్రీనివాస్, మహిళా కార్యకర్తలు ఉడుత లక్ష్మీ,జయంతి, భారతి,అంజమ్మతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వర్ధన్నపేట,(ప్రజాదర్బార్) ఏప్రిల్ 6 వర్ధన్నపేట మండలం కడారి గూడెం. కట్ర్యాల గ్రామాల్లోని బూత్ నెంబర్ 227;228;229;లో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆయా బూత్ అధ్యక్షులు పింగిలి రాజేందర్ రెడ్డి. చిక్కొండ రాజు. శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమార్ రాజా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత 12 సంవత్సరాల నుంచి భారతదేశాన్ని సుభిక్షంగా సురక్షతంగా పరిపాలిస్తూ ప్రజలకు సబ్కా సాత్. సబ్కా వికాస్. సబ్కా విశ్వాస్. అనే నినాదంతో భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలోకి నడిపిస్తూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చే విధంగా అంత్యోదయ పథకాన్ని అమలు చేస్తూ చిట్ట చివర ఉన్న వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేర్చే విధంగా గరీబ్ కళ్యాణ్ యోజన అమలు చేసస్తూ దేశ అభివృద్ధి కోసం నిత్యం పాటుపడుతున్నారని ఆయన అన్నారు. పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి ద్వారా రైతులకు ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రతి కుటుంబ ఆరోగ్యం కోసం మరియు పేద ప్రజల ఆకలి తీర్చడానికి ప్రతి పౌరుడికి గత ఐదు సంవత్సరాల నుంచి ఉచితంగా బియ్యం గోధుమలు అందిస్తూ దేశ ప్రజల అవసరాలను తీరుస్తూ ఎప్పటికప్పుడు కొత్త పథకాలను తీసుకువస్తూ దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలని ఆశయంతో పనిచేస్తున్నారని కార్యకర్తలు కూడా ఇదే సంకల్పంతో పనిచేసి భారతీయ జనతా పార్టీని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో గెలిపించుకొని డబుల్ ఇంజన్ సర్కార్ తెచ్చుకునే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పింగిలి సంపత్ రెడ్డి, కుందూరు మల్లారెడ్డి, చెంగల చిరంజీవి, సుల్తాన్ రాజు, వంగాల రాజేందర్ రెడ్డి, ఇటికాల ప్రశాంత్, వడ్డే దేవేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రుపీక్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్**

45/బి, శుభం కాంప్లెక్స్, 1 ఎ మెయిన్, జే పీ నగర్ మూడవ ఫేజ్, బెంగళూరు – 560078

**బంగారం వేలం పాట నోటీసు**

రుణగ్రహీతలు మరియు ప్రజలకు తెలియ జేయడం ఏమనగా: క్రింద పేర్కొన్న రుణ ఖాతాలను రుణగ్రహీతలు బకాయిలు చెల్లించనందున వేలం వేయబడుచున్నది

LOS ID: **12005294, 12011228**

వేలం తేది **[20/04/2026]** వేలం చిరునామా: **5-17/40D, ప్లాట్ నం. 40, సెక్టర్-II D, పుప్పలగూడ, మణికొండ - 500089**

ప్రకటించిన తేదీన వేలం జరగకపోతే, రూపీక్ తదుపరి నోటీసు లేకుండానే తర్వాత తేదీలలో ఈ-వేలం/ప్రైవేట్ అమ్మకాన్ని నిర్వహించే హక్కు కలిగి ఉంటుంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి - 1800 419 8000

Sd/- అధీకృత అధికారి — రుపీక్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్

# మండలం లో పర్యటించిన జారే-
# అన్నదైవంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## పేదల కష్టం తీర్చడమే లక్ష్యం జారే ఆదినారాయణ-హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు





అన్నపురెడ్డిపల్లి,ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జెట్ స్పీడులో అన్నపురెడ్డిపల్లి మండలంలో అత్యంత వేగవంతంగా సుడిగాలి పర్యటన చేశారు, పర్యటనలో భాగంగా మొట్టమొదటిగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు స్థానిక నాయకులు, అధికారుల సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు, అర్హులైన లబ్ధిదారులకు అత్యంత త్వరగా చెక్కులు అందజేయటం సంతోషకరంగా ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు, తొట్టి పంపు, మర్రిగూడెం, అబ్బుగూడెం గ్రామాలలో ప్రీ ప్రైమరీ పాఠశాలలకు విద్యార్థులకు, పాఠశాలకు రక్షణ కవచం ప్రధానమని పాఠశాలలకు ప్రహరీ నిర్మాణాలకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన చేశారు, అభివృద్ధి పనులు భాగంగా పాఠశాలలకు ప్రహరీ ఏర్పాటు కోసం కృషి చేసిన ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు , విద్యార్థులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు, తొట్టి పంపు, హనుమాన్ నగర్, అబ్బుగూడెం గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావడంతో గృహప్రవేశాలకు కూడా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు, ఎంతో కాలం నుంచి రోడ్డుతో అవస్థలు పడుతున్న హనుమాన్ నగర్ కు సిసి రోడ్డు శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ఆహ్వానం పలికారు, నూతనంగా వివాహం చేసుకున్న అర్హులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వధువు తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చేయటం సంతోషకరంగా ఉందని స్థానిక అశ్వారావుపేట శాసనసభ్యులు చొరవ తీసుకొని అత్యంత తొందరగా అందజేయటం ఆనందంగా ఉందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు, ఏళ్లనాటి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో నెరవేరిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణకి రుణపడి ఉంటామని ఇందిరమ్మ గృహాలబ్ధిదారులు తెలియజేశారు, విద్యా అవగాహన సదస్సుపై పాఠశాలకు రక్షణ కచలలు ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందని అధికార పార్టీ దృష్టిని ఉంచుకొని పాఠశాలలను అభివృద్ధి చేయటం సంతోషకరంగా ఉందని విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తెలియజేశారు,

రహదారి లేక ఇబ్బంది పడుతున్న హనుమాన్ నగర్ ప్రజల అవస్థలను దృష్టిలో ఉంచుకొని రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, నియోజకవర్గంలో ప్రతి సమస్యపై ప్రత్యేక సంపూర్ణంగా పరిగణం చేస్తానని , అన్నపురెడ్డిపల్లి మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో తన ద్వారా ప్రారంభించటం సంతోషంగా ఉందని, ఎప్పటికీ ప్రజల పక్షానే ఉ ంటానని, నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తనదైన శైలి పాత్ర పాటిస్తానని తెలియజేశారు, అధికార పార్టీ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో పథకాలు అవలంబించామని, నియోజకవర్గ నిధుల కోసం ప్రత్యేకంగా ఆదరణ చూపించి అభివృద్ధి చేసి లక్ష్యాన్ని ప్రజల ముందు ఉంచడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు, ప్రజల ఆదరణ ఎప్పటికీ కావాలని మీలో నేనొక్కడినే అంటూ బహిరంగంగానే ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, స్థానికులు, విద్యార్థులు, అధికారులు,ఆశాలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ప్రజాదర్బార్/ ఆత్మకూర్(రా) మండలంలోని ఇస్తళాపురం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల లో 1979 - 1986 (1- 7వ తర.)బ్యాచ్ కి సంబంధించిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. ఘనంగా నిర్వహించడం జరిగింది 40సంవత్సరాల తర్వాత వారు ఒకరికి ఒకరు అలాయ్ బలాయి తీసుకొని వారు అప్పుడు చేసిన అల్లరి. తెల్సి తెలియక చేసిన చిలిపి చేష్టలను ఒక్కొకటిగా మననం చేస్తూ ఆట పాటలతో ఆడుతూ పాడుతూ చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కేరింతలు కొడుతూ చిన్నప్పటి బడి ప్రాంగనాన్ని తలపిచారు ఈ కార్యక్రమంలొ వారికి చిన్న ప్పుడు విద్యా బుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేసిన వీరి గురువులైన సాగి అప్పారావు. మర్రు బాబురావు. గణపరపు పుల్లయ్య. గోగుల సుధాకర్ రెడ్డి గారలను ఘనంగా సన్మానించు కోవటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలబాలికే భవిషత్తు తరాలకు రధసారదులు అన్న నాటి మా మాటలను నేడు మీరు నిజం చేసి చూపించినదుకు మా జన్మధన్యం గా భవిసత్తా వేము మీకు చెప్పిన చదులకు మార్గదర్శకులుగా నిలిచినందుకు వారందరికీ శుభాకాంక్షలు తెలియ చేశారు ఈ కార్యక్రమంలోపూర్వ విద్యార్థులైన తూడి నర్సింహారావు. మర్రు మధుసూదనరావు. ఎర్ర శ్రీనివాస్ రెడ్డి. మర్రు వెంకటేశ్వరరావు. రవీందర్ రావు. మందడి శ్రీనివాస్ రెడ్డి. తూడి భాస్కర్. వెంకన్న. కత్తి వెంకన్న. గాఖ. సైదులు సాగి వెంకటేశ్వర్ రావు. కటకం శ్రీనివాస్. సాగి శ్రీనివాస్ రావు. మెట్టు రామారావు. పొలంపల్లి వెంకన్న. సాగి లక్ష్మి రాణి. ఆకుల రమణ. మర్రు శాంత. కత్తి జానకమ్మ. ఇమ్మడి చంద్రకళ. బండ పద్మా. మందడి సులోచన పాల్గొన్నారు.

# పారదర్శక పాలన కోసమే సెస్ విలీనం --
# ఎంపిడిసీఎల్ ద్వారా అభివృద్ధి దిశగా అడుగులు



తంగళ్ళపల్లి, ఏప్రిల్ 06(ప్రజా దర్బార్): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ మాట్లాడుతూ సెస్‌ను ఎంపిడిసీఎల్‌లో విలీనం చేయడం పారదర్శక పాలన కోసం తీసుకున్న కీలక నిర్ణయమని తెలిపారు. గత ప్రభుత్వంలో సెస్ నిర్వీర్యమైందని, వినియోగదారుల కోట్ల రూపాయల సొమ్ము దుర్వినియోగానికి గురైందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ఎంపిడిసీఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ రంగంలో అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం నాలుగు రోజుల్లోనే 200 కనెక్షన్లు ఇవ్వడం ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. రైతులకు, పారిశ్రామిక వర్గాలకు తక్కువ ధరకే కనెక్షన్లు అందించడం ద్వారా వారి ఎదురుచూపులకు ముగింపు పలికినట్లు తెలిపారు. దళారుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా 'మీ సేవ' ద్వారా సులభంగా కనెక్షన్లు పొందవచ్చని సూచించారు. రైతులకు లాభం చేకూరేలా కేటగిరీల వారీగా ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. వినియోగదారులు ఈ సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ పరిణామాలతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నేరల నర్సింగ్ గౌడ్, డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, పరుశురాం, నాయకులు బైరినేని రాము, మునిగేలా రాజు, సునీల్ రెడ్డి, శ్రీరామ్ గౌడ్, మీరాల శ్రీను, లహరి, మల్లయ్య, కిషన్, అశోక్ ప్రేమ తదితరులు, రైతులు పాల్గొన్నారు


# పాఠశాలలు బంద్ చేయడం సరికాదు




దండేపల్లి, ఏప్రిల్ 6(ప్రజా దర్బార్) : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రైవేటు పాఠశాలలను బంద్ చేసి బస్సులు తరలించడం సరైందికాదని విబిరామ్ జీ జిల్లా కన్వీనర్ గోపతి రాజయ్య అన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో బిజెపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండేపల్లి మండలం లోని ప్రైవేటు స్కూల్ లను బందు చేసి స్కూలు వాహనాలలో సీఎం మీటింగ్ మందిని తరలించడం,పిల్లలను పరీక్ష సమయంలో ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఉపాధి హామీ పనులు నడుస్తున్న సమయంలో పేద ప్రజల పనులను ఆపేసి వారిని కూడా తరలించటం ఎంటని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పత్తిపాక సంతోష్, ఉపాధ్యక్షులు వనపర్తి రాకేష్, ఎర్రం విజేందర్, కార్యదర్శి టేకుమట్ల గురువయ్య, మాజీ ఉప సర్పంచులు నలిమెల మహేష్, దుమ్మని సత్తయ్య, ముత్తినేని మల్లేష్ ,పార్టీ ఆవిర్భావ కన్వీనర్ ఎంబడి దిలీప్, నీరటి స్వస్తిక్, అక్కల రాయలింగు,బూత్ అధ్యక్షులు సోయం కిషన్, గౌరీశెట్టి సంతోష్ ,వేముల హరీష్ ,పంచెర్పుల సత్యం పాల్గొన్నారు.ఫోటో రైటప్ : ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతున్న బిజెపి నాయకులు.

# అవినీతికి బీజం వేసింది బిఆర్ఎస్ పార్టీ

## బడంపేట్ సర్కిల్లో ఇంత పెద్ద అవినీతి జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఏం చేస్తున్నట్లు :కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎలిమినేటి అమరేందర్ రెడ్డి



ప్రజాదర్బార్, బాలాపూర్, ఏప్రిల్ 06: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ కార్పొరేషన్ లో ఇటీవల జరిగిన అవినీతి ఆరోపణలపై పది మంది అధికారులు ఒకేసారి సస్పెండ్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా ఒక సంచలనం సృష్టించింది. ఇంత పెద్ద అవినీతిలో ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవ చేస్తామని గద్దెనెక్కి ప్రజాధనాన్ని ప్రజల సౌకర్యాలకు ఖర్చు పెట్టకుండా 152 కోట్ల రూపాయల దోచుకున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. టి పిసిసి కార్యదర్శి ఎలిమినేటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ సర్కిల్ మల్లాపూర్ లోని వై ఎ ఆర్ కన్వెన్షన్ హాల్లో విలేకరులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు ఈ అవినీతి ఆరోపణలపై ఎందుకు స్పందించడం లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు 5వ తారీఖు మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పై చేసిన ఆరోపణలు పై స్పందిస్తూ గత 15 సంవత్సరాలుగా కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా, ఎమ్మెల్యేగా మంత్రిగా మీ పార్టీకి సంబంధించిన వారే పదవులు అనుభవిస్తూ బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయంలో ఇంత పెద్ద అవినీతికి బీజం వేసింది మీ పార్టీ నాయకులేనని మండిపడ్డారు. బడ్జెట్ సమావేశంలో కౌన్సిల్ తీర్మానం లేకుండానే కోట్ల రూపాయల కుంభకోణం ఎలా జరిగిందని ప్రశ్నించారు. మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి తెలియకుండానే ఇదంతా జరిగిందా అని ప్రశ్నించారు. ఇక బిజెపి పార్టీ నాయకులు మేము దానవీరశూరకర్ణలమని చెప్పుకుంటూ మాకు అవినీతితో సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్న తీరుపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎవరెవరు ఎంత దోచుకున్నారో నిలదీసి బహిరంగంగా మున్సిపల్ ఆఫీస్ ముందు కూర్చుని మాట్లాడటానికి చర్చకు సిద్ధం కావాలని కోరారు. ఈ అవినీతి ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన శిక్షలు పడేలా మా అధిష్టానం దృష్టికి తీసుకు పోతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఎలిమినేటి అమరేందర్ రెడ్డి, నాదర్గుల్ మాజీ సర్పంచ్ మర్రి హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్, బాల్ నింగిని జంగయ్య, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, బంగారి అశోక్ వెంకటేష్ గౌడ్, పద్మశ్రీ, అరుణ జ్యోతి, యాతం కుమార్, బాలకృష్ణ, మాజీ కార్పొరేటర్ బాలునాయక్, మీర్పేట్ మాజీ సర్పంచ్ పాండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో
# వాహన చోదకులకు ఉచిత ఆరోగ్య శిబిరం



కోదాడ,ఏప్రిల్06(ప్రజాదర్బార్): శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ 50 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని,తమ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ రవాణా వాహన రంగంలో ఉన్న లారీ యాజమాన్యాలు, డ్రైవర్ల శ్రేయస్సు కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. సోమవారం కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్‌లో నిర్వహించిన శ్రీ ఆరంభం వెహికల్ లోన్స్(ఢిల్లీ నుండి దిండిగల్)కార్యక్రమంలో భాగంగా భారీ ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో లారీ డ్రైవర్లు, యాజమాన్యాలు హాజరై సేవలు పొందారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలానీ లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, డ్రైవర్లు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డులు, శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ అందిస్తున్న వివిధ రుణ పథకాలు, బీమా సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు డ్రైవర్లకు అవసరమైన సలహాలు అందిస్తూ, సంస్థ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ హమ్జా హాలీ, జోనల్ బిజినెస్ హెడ్ మహిపాల్ రెడ్డి, స్టేట్ హెడ్ ప్రదీప్, రీజనల్ మేనేజర్ రామారావు, బ్రాంచ్ మేనేజర్లు శ్రీనివాస్, శ్రవణ్, శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## "ఈట్ అండ్ రైట్" నినాదంతో
# కొందుర్గులో భారీ అవగాహన ర్యాలీ

## --ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యంపై విస్తృత చైతన్యం



కొందుర్గు ఏప్రిల్ 06(ప్రజాదర్బార్):–కొందుర్గు మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో "ఈట్ అండ్ రైట్" వాక్ పేరుతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రజల్లో చైతన్యం కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ర్యాలీని గ్రామ ప్రధాన వీధుల గుండా నిర్వహించగా, ప్రజలకు శుభ్రమైన మరియు సమతుల ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్లకార్డులు, నినాదాలతో పాల్గొన్న విద్యార్థులు, మహిళలు, ఆరోగ్య సిబ్బంది ఆకట్టుకున్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అమృత జోసెఫ్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవన విధానానికి సమతుల ఆహారం అత్యంత కీలకమని తెలిపారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు, ప్రోటీన్ సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలను చేర్చుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని వివరించారు. ఇలాంటి సమతుల ఆహారం తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి, ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని పేర్కొన్నారు. అలాగే, జంక్ ఫుడ్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై కూడా ఆమె వివరంగా చర్చించారు. ఫాస్ట్ ఫుడ్, అధిక కొవ్వు పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్ వంటి వాటిని అధికంగా తీసుకోవడం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కూడా దారి తీసే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అందుకే ప్రజలు వీలైనంత వరకు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీడీవో వి.ఎల్. అనురాధ, ఐసీడీఎస్ సిబ్బంది, చౌదరిగూడ ఎంపీడీవో,

ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు దుర్గని శ్రీను, వెంకటేష్, బుజ్జిగాడు, సువర్ణ, నర్సింలు తదితరులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా వ్యాప్తి చేయడంలో ఈ ర్యాలీ కీలక పాత్ర పోషించిందని అధికారులు పేర్కొన్నారు. సమతుల ఆహారం, శుభ్రమైన జీవన విధానం పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు.

# ప్రజావాణికి 120 ఫిర్యాదులు

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్05(ప్రజాదర్బార్) పజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన "ప్రజావాణి" కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు అధికారుల దృష్టికి సోమవారం తీసుకువచ్చారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదు పై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహనిర్మాణ పథకాలు, ఉపాధి అంశాలపై 120 వినతులు అందాయన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై సమయపాలనతో చర్యలు తీసుకొని సమస్య లను పరిష్కరించాలని అన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలని కోరారు.

## రుపీక్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్

45/బి, శుభం కాంప్లెక్స్, 1 ఎ మెయిన్, జే పీ నగర్ మూడవ ఫేజ్, బెంగళూరు – 560078

**బంగారం వేలం పాట నోటీసు**

రుణగ్రహీతలు మరియు ప్రజలకు తెలియ జేయడం ఏమనగా: క్రింద పేర్కొన్న రుణ ఖాతాలను రుణగ్రహీతలు బకాయిలు చెల్లించనందున వేలం వేయబడుచున్నది

LOS ID: **12005167**

వేలం తేదీ **[20/04/2026]** వేలం చిరునామా: 1-23-555/1, రాజీవ్ నగర్ దగ్గర, భూదేవి నగర్, అల్వాల్, తిరుమలగిరి పి.ఓ., సికింద్రాబాద్ - 500015

ప్రకటించిన తేదీన వేలం జరగకపోతే, రూపీక్ తదుపరి నోటీసు లేకుండానే తర్వాత తేదీలలో ఈ-వేలం/ప్రైవేట్ అమ్మకాన్ని నిర్వహించే హక్కు కలిగి ఉంటుంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి - 1800 419 8000

Sd/- అధీకృత అధికారి — రుపీక్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు ప్రతినిధి,ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్ ): ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సోమవారం బయ్యారం మండలంలో పర్యటించారు. బయ్యారం సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మొక్కజొన్నలోని తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరు కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్మకాలు జరపాలని దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అనునిత్యం పనిచేస్తుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం లో సన్నవడ్లకు గిట్టు బాటు ధరతో పాటు,క్వింటాకు 500 రుపాయల బోనస్,రైతు భరొసా,వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు సబ్సిడిగా అందజేస్తున్నామన్నారు. అనంతరం మండలంలోని 80 మంది లబ్ధిధారులకు రూ.23 లక్షల16వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,సొసైటి మాజీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్,మార్కెట్ కమిటి వైస్



చైర్మెన్ బిజ్జా వెంకటేశ్వర్లు,నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు,తిరుమల ప్రభాకర్ రెడ్డి,పగడాల శ్రీను,తమ్మిశెట్టి వెంకటపతి,కొండపల్లి లక్ష్మీ,నిర్మల రెడ్డి,నాయిని శ్రీనివాస్ రెడ్డి,అలెం హరిష్,బరిగెల ఉపెందర్,సర్పంచులు బొల్లి జయంతి,భుక్యా ప్రవిణ్ నాయక్,మాళోత్ పార్వతి,బానోత్ లింగ్యా నాయక్,బాజ్జా సాంబమూర్తి,బాలక్రిష్ణ,రాందాస్,ఉప సర్పంచులు తొట్టి క్రిష్ణ,కుంజా వీరస్వామి,ఎనుగుల ఉమ,అర్జున్,రైతులు పాల్గోన్నారు

# గ్రామీణులకు ఉచిత నేత్ర సేవలు



జగిత్యాల, ఏప్రిల్06,(ప్రజాదర్బార్)లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పెగడపెల్లి గ్రామ పంచాయతీ సమీపంలో రేకుర్తి కంటి ఆసుపత్రి మరియు లయన్ చిదుర సురేష్ వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ చైర్పర్సన్గా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఈ శిబిరం లక్ష్యమని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల సమాజ సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు.ఈ శిబిరంలో కంటి సంబంధిత సమస్యలపై ఉచిత పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి ఆపరేషన్ సౌకర్యం కల్పించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ శిబిరం ఎంతోఉపయోగకరంగా మారిందని తెలిపారు.అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్, వార్డ్ మెంబర్స్ నంది మహిపాల్, ఓరుగల అంజమ్మ, గంద్ర మంగ, బొమ్మన సరోజన , కొండ శిరీష, వడ్లగట్ల శంకర్ లయన్ క్లబ్ జగిత్యాల అధ్యక్షులు, గుండేటి గంగాధర్ లియోన్ క్లబ్ జగిత్యాల ప్రధాన కార్యదర్శి, సామల శ్రీహరి కోశాధికారి లయన్ క్లబ్ జగిత్యాల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..

ఏప్రిల్ 6:(ప్రజా దర్బార్) చిలుకూరు.... దేశం కోసం ధర్మం కోసం చిత్తశుద్ధితో పనిచేసే ఏకైక పార్టీ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పారేల్లి మహేష్ భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని చిలుకూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు మహేష్ బిజెపి జెండాను ఆవిష్కరించారు అధ్యక్షులు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం యుద్ధ వాతావరణం ఉన్న భారతదేశం ప్రశాంతంగా ఉండడానికి కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి వల్లనే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపి అని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు, మండల కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య విచ్చేసినారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్... తిపిరిశెట్టి బసవయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కొండా శీను, రామినేని నరసింహా వర్మ, మండలమాజీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు కోడారు సుదర్శన్, మోదుగు కృష్ణారెడ్డి కోడారు రాము,ముక్క ఎల్లయ్య, బానోతు సందీప్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బుడిగ వీరబాబు,




వన్నాపురం నతీష్, మీసాల మట్టయ్య, కందరబోయిన సైదులు,బేతవోలు గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగ సురేష్, ఆర్లగూడెం అధ్యక్షులు మామిడినాగయ్య ,ఆతుకూరి కోటేష్, గుగులోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లోని ఆ స్థలాలను గ్రామ అబాది జాబితా నుంచి తొలగించాలని తహసీల్దార్ కు వినతి




– నాచారం, ఏప్రిల్ 6(ప్రజాదర్బార్) మల్లాపూర్ గ్రామ సర్వే నెం 84 లోని గ్రామ అబాధి స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించాలని ఉప్పల్ తహశీల్ధార్ కు మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఉప్పల్ మండలం, మల్లాపూర్ గ్రామం, గ్రామ అబాధి సర్వే నెం 84 లోని స్థలాలు సుమారు నాలుగు తరాలుగా కుటంబాలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నాయి. ఈ భూములు గ్రామఅభాది భూములను 22–ఏ నిషేధిత జాబితాలోకి చేర్చటంతో భూములపై మ్యుటేషన్లు, రిజిస్ట్రేషన్లు, ఇంటి అనుమతులు సహా ఇతర సదుపాయాలు నిలిపి వేయబడ్డాయి. స్థానిక కుటంబాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని స్థానికులు మల్లాపూర్ గ్రామం, గ్రామ అబాధి, సర్వే నిం 84 లో నివాసాలు ఏర్పా టు చేసుకున్న వారి ఇంటి స్థలాలను 22–ఏ నిషేధిత జాబితా నండి తొలగింపుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ మండలం తహసీల్దార్ కు వినతిపత్రాన్ని స్థానికులతో కలిసి మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కమిటీ సభ్యుడు ఫైళ్ల ప్రవీణ్ కుమార్, నర్సింగ్ రావు, బొత్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (ప్రజా దర్బార్): జోగులాంబగద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం కోయి ల్దిన్నె గ్రామంలో 47వ భారతీయ జనతా పార్టీ ఆవి ర్భావ దినోత్సవ వేడుకలు గ్రామంలో 6వ వార్డు మెంబర్ రామకృష్ణ ఇంటిదగ్గర ఘనంగా వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు ఆధ్వర్యంలో జరుపు కున్నారుఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అత్యంత సభ్యత్వం కలిగినటువంటి పార్టీ అని ఈ పార్టీ ప్రారంభించడానికి గల ముఖ్య ఉద్దేశం దేశభక్తి జాతీయవాదం భారతదేశంలో అభివృద్ధి దేయంగా ఈ పార్టీలో ఏర్పాటు చేయడం జరిగింది ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిరంకు శత్వం పరిపాలన పట్ల అన్యాయం అక్రమాలకు ప్రత్యామ్నాయంగా ఈ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిం ది నేటికి ఈ పార్టీ పురుడు పోసు కుని 47 సంవత్సరాలు కావడం జరిగింది భార తీయ జనతా పార్టీ భారతదేశం యొక్క అభివృద్ధి లక్ష్యంగా ప్రపంచ దేశాలలో ప్ర పంచ దేశాలలో భార తదేశం యొక్క కీర్తి ప్రతిష్టలను పెంచడమే లక్ష్యంగా ఈ పార్టీ పనిచేయడం జరుగుతుంది కావున దేశ ప్రజలం దరూ భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాలని



రాబోయే తెలంగాణ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపి అధికారంలోకి రావాలని మరింత సేవ చేసుకున్న అవకాశం కల్పించాలని తెలం గాణ ప్రజలను వడ్డేపల్లి మండల బిజెపి అధ్య క్షులు బోయ నాగరాజు కోరారు భారతీయ జనతా పార్టీ ప్రజలకు సేవ చేసే పార్టీ అని తెలిపారు

# నాణ్యమైన ఆహారంతోనే ఉత్తమ ఆరోగ్యం

## ప్రతి ఒక్కరూ తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలి

### –జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.







ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 06(ప్రజాదర్బార్): నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారానే మెరుగైన జీవనం సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ ఆహారంపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద "ఈట్ రైట్ వాక్ "ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఈట్ రైట్ వాక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను చేపడుతుందని ఇందులో భాగంగా ఏప్రిల్ 6వ తేదీ నుంచి ఏప్రిల్ 11 వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మొదటి రోజు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు " ఈట్ రైట్ వాక్ "ను అవగాహన ర్యాలీని నిర్వహించామని తెలిపారు. మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యంపై దాదాపు 90 శాతం ప్రభావం చూపుతుందని, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఉత్తమ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతిరోజు ప్రజలు రోజువారి కార్యక్రమాల హడావిడిలో పని భారంతో కూడిన జీవనశైలిలో సతమతమవుతూ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అందుబాటులో బయట లభించే అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల చిన్న వయస్సులోనే క్యాన్సర్, గుండెపోటు వంటి ప్రమాదకర వ్యాధులు పెరుగుతున్నాయని, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. పొంచి ఉన్న అనారోగ్య ఉపద్రవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆహారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఆహారమే మహాభాగ్యం అనే అంశాన్ని గుర్తు చేసుకుంటూ జంక్ ఫుడ్ స్వస్తి పలుకుతూ తాజా కూరగాయలు, వేడి భోజనం, ఇంట్లో వంటకాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు రోజువారీ జీవితంలో పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు.తిను బండారాలు, భోజనశాలలు, అల్పాహార కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, భోజన తయారీ ఉపయోగించే ముడి సరుకుల నాణ్యత ప్రమాణాలను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, డి ఎం హెచ్ ఓ గోపాలరావు, డి సి హెచ్ జగదీశ్వర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ వెంకయ్య, సి.హెచ్.సి వైద్యాధికారి సురేష్, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ

## బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఆమడపురం రణధీర్ గౌడ్

కొత్తూరు, ఎప్రిల్ 06 (ప్రజా దర్బార్): భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ అని బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఆమడ పురం రణధీర్ గౌడ్ అన్నారుభారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం మున్సిపాలిటీ అధ్యక్షులు అమడపురం రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రణధీర్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ, 'దేశమే ప్రథమం' అనే బలమైన సంకల్పంతో పనిచేసే కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. బిజెపి 47వ వసంతంలోకి అడుగుపెడుతున్న పర్వదినం సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, దేశవ్యాప్తంగా కోట్లాది కార్యకర్తలు ఉత్సాహంగా జరుపుకుంటున్న పండుగ వేడుక అని తెలిపారు.జాతీయవాదాన్ని నరనరాన నింపుకొని దేశంకోసం, ధర్మం కోసం పార్టీ సిద్ధాంతం కోసం, ప్రాణాలర్పించిన కార్యకర్తలను స్మరించుకుంటున్నట్లు అయన పేర్కొన్నారు.ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు కృషి సల్పిన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, మద్దతుదారులందరికీ పేరుపేరునా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోశాధికారి అమడాపురం నరసింహ గౌడ్,మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజు చారి కొత్తూరు మున్సిపాలిటీ సీనియర్ నాయకులు పిట్టల శేఖర్ గౌడ్, ప్రధాన



కార్యదర్శులు కోసిగి మల్లేష్ ,నాగని సురేందర్, ఉపాధ్యక్షులు ఏనుగు విజయభాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు యాదగిరి ,కుమార్ నాయక్ ,పాండు నాయక్ ,ప్రశాంత్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేందుకు అధికారులతో పర్యటన

అల్వాల్, ఏప్రిల్ 6 (ప్రజాదర్బార్) : అల్వాల్ లో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పౌర సమస్యలను పరిష్కరించేందుకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ సర్కిల్ డీసీ భోగేశ్వర్, ఎస్డబ్ల్యూ డీఈ సత్యనారాయణ, తదితర అధికారులు కలిసి రాజీవ్ వీకర్ సెక్షన్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కోత చెరువు నుండి నీటిమల్లె (హైసింత్), గుర్రపుడెక్క తొలగించిన తర్వాత, ఇళ్లలోకి నీరు చేరుతున్న సమస్యను స్థానికులు వారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు పరిస్థితిని పరిశీలించి, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన- 225 కోట్ల నిధులతో బాసర ఆలయ పునర్నిర్మాణం



ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 6(ప్రజా దర్బార్) : దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన జ్ఞానప్రదాయని పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణానికి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. 225 కోట్ల రూపాయలతో చేపట్టి అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రామారావు పటేల్, తదితరులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే డి జిల్లా డిసిసి అధ్యక్షుడు వెడ్మా బొజ్జు,రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ హన్మంత్ రావు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. రూ.225 కోట్లతో బాసర ఆలయ పునః నిర్మాణం చేపట్టనున్నారు. తొమ్మిది అంతస్థుల రాజగోపురం, ఈశాన్యంలో కోనేరు నిర్మాణం చేయనున్నారు. మూడు రెట్లు పెరగనున్న బాసర దేవాలయ విస్తీర్ణం. శృంగేరి పీఠాధిపతుల అనుమతితో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టారు.


**తెలంగాణ ప్రభుత్వము**

రెవెన్యూ (భూసే) శాఖ

ప్రాథమిక ప్రకటన

కలెక్టరేట్ : మహబూబ్నగర్

**ఫారం–VI**

(చట్టం–30/2013 సెక్షన్ 11(1) మరియు రూల్–19 యొక్క ఉప రూల్(1) చూడుము)

నెం.Rev/G1/LAG/0011/2026-G-Section తేది: 17-03-2026

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టరు వారు చిల్వేరు గ్రామం, మిడ్జిల్ మండలం, మహబూబ్నగర్ జిల్లాలో ఎ.0.27 గుంటల మొత్తం విస్తీర్ణం గల భూమిని ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పరిధిలో ఎంఎల్1 కాలువపై డిస్ట్రిబ్యూటరి – 46 యొక్క నిర్మాణం కొరకు అవసరమై ఉన్నదని భావిస్తున్నారు. భూసేకరణ, పునరావాసం మరియు పున:స్థాపన చట్టం 2013లో సక్రమ పరిహారం మరియు పారదర్శకత హక్కు యొక్క ఛాప్టర్–II & III యొక్క నిబంధనల యొక్క వర్తింపు నుండి మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నకు జి.ఒ.ఎం.ఎస్. నెం.51, ఇరిగేషన్ & సిఎడి (ఎల్ఎ ఆర్&ఆర్/ఎ2) శాఖ, తేది 25.07.2017 ప్రకారం ప్రభుత్వం మినహాయింపు ఇచ్చినది. అందువలన సదరు చట్టం యొక్క సెక్షన్ 4(1) క్రింద అవసరమైన విధంగా సామాజిక ప్రభావ మదింపు అధ్యయనం చేయబడలేదు. భూసేకరణ కారణంగా నిర్వాసితులు కానున్న కుటుంబాల సంఖ్య లేవు. బాధిత కుటుంబాల యొక్క పునరావాస మరియు పున:స్థాపన నిమిత్తం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్గా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నియమించబడినారు.

చిల్వేరు గ్రామం, మిడ్జిల్ మండలం, మహబూబ్నగర్ జిల్లాలో ఎ.0.27 గుంటల మొత్తం కొద్దిగా ఎక్కువ లేదా తక్కువ భూమి కొలతల యొక్క భాగం సదరు పైన తెల్పిన ప్రాజెక్టు కొరకు ప్రకటించబడినది మరియు స్వాధీనత క్రింద దాని యొక్క వివరణాత్మక వివరణ దిగువ ఇవ్వబడినది.

గ్రామం:చిల్వేరు మండలం:మిడ్జిల్

జిల్లా: మహబూబ్నగర్

| క్రమ సంఖ్య | సర్వే నెం. | మెట్ట/ఐ.డి/మాగాణి | భూమి రకం | భూసేకరణ క్రింద విస్తీర్ణం (ఎకరాలలో) ఎ.గుం. | ఆసక్తి గల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 185 | మెట్ట | పట్టా | 0.13 | కె.నర్సోజి తండ్రి హుస్సేన్ | – | – | – | – | – | – |
| 2 | 185 | మెట్ట | పట్టా | 0.07 | కె.జహంగీర్ జీ తండ్రి కె. హుస్సేన్ జీ | – | – | – | – | – | – |
| 3 | 185 | మెట్ట | పట్టా | 0.07 | కాసబ్ రాంగోజి తండ్రి బురాన్ | – | – | – | – | – | – |
| | | మొత్తం | | 0.27 | | | | | | | |

ఇందుకు సంబంధించిన వారందరికి భూసేకరణ, పునరావాసం మరియు పున:స్థాపన చట్టం 2013 (చట్టం నెం.30 ఆఫ్ 2013)లో సక్రమ పరిహారం మరియు పారదర్శకత హక్కు యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనల క్రింద ఇందుకు వారందరికీ ఈ ప్రకటన చేయబడినది.

భూమి యొక్క ప్లాన్ జిల్లా కలెక్టర్, మహబూబ్నగర్ & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూ.సే., ఆర్&ఆర్, యూనిట్–II, ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్నగర్ వారి కార్యాలయంలో ఏ పని రోజునైనా పనివేళల్లో పరిశీలించుకోవచ్చును. సదరు చట్టం యొక్క సెక్షన్ (12) క్రింద నిర్దేశించబడిన మరియు ఏర్పాటు చేయబడిన విధంగా వారి పనిని సక్రమంగా చేపట్టుట కొరకు భూమిలోకి ప్రవేశించుటకు మరియు సర్వే చేయుటకు ఏదేని భూమి యొక్క ఎత్తు పల్లాలను తీసుకొనుటకు, సబ్ సాయిల్ త్రవ్వుటకు లేదా బోర్ వేయుటకు & అవసరమైన అన్ని ఇతర చర్యలను చేపట్టుటకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎల్ఎ ఆర్ & ఆర్, యూనిట్–II, ఇరిగేషన్ ప్రాజెక్టు, మహబూబ్నగర్ వారికి మరియు అతని సిబ్బందికి అధికారం ఇచ్చుటకు జిల్లా కలెక్టర్, మహబూబ్నగర్ / కలెక్టర్–కం–సరియైన ప్రభుత్వం వారు సంతసించు చున్నారు.

చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద కలెక్టర్ ముందస్తు ఆమోదం లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి ఏ వ్యక్తి కూడా అట్టి భూమి యొక్క ఏదేని లావాదేవీలు లేదా లావాదేవీలకు కారణమయ్యే దేనిని అంటే అమ్మకం/ కొనుగోలు వగైరాలు చేయరాదు లేదా అట్టి భూములపై ఎటువంటి తాకట్టు రుణభారాలు కల్పించరాదు.

స్వాధీనతకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే జిల్లా కలెక్టర్, మహబూబ్నగర్ సమక్షంలో చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి 60 (అరవై రోజులు) లోగా ఆసక్తి గల వ్యక్తులు వారి అభ్యంతరాలను సమర్పించ వచ్చును.

సం/–
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్
ఎల్ఎ ఆర్&ఆర్ యూనిట్–II,
ఇరిగేషన్ ప్రాజెక్ట్స్,
మహబూబ్నగర్

సం/–
అదనపు
కలెక్టర్ (రెవెన్యూ)
మహబూబ్నగర్

సం/–
జిల్లా కలెక్టర్
మహబూబ్నగర్

DIPR RO.No.11/LA/PP/Advt/Pub/2026-27

## బైక్ ని శ్రీశైలం ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ.



ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 6 ప్రజా దర్బార్, ఆమనగల్ మున్సిపాలిటీ లోని 185 బూతులో బైక్ ని శ్రీశైలం ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం కార్యకర్తల మధ్య కార్యకర్తలు ఎంతో ఉత్సవంగా నిర్వహించబడినది భారతదేశంలో భారతీయ జనతా ఏర్పడిన నాటి నుండి హిందుత్వం మానవత్వం ఏకశిలా ఏకత్వంలో భిన్నత్వంలో కార్యక్రమాలు కార్యక్రమాలు భారతదేశంలో నిర్వహించబడుతున్నమని ప్రజల యొక్క అడుగుజాడల్లో భారతీయ జనతా పార్టీకి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని వారు కొనియాడారు కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్న వారు సముద్రాల వెంకటేష్ బైక్ ని శేఖర్ ఎర్రవోలు యాదయ్య ఆనందం బొక్క శ్రీశైలం గంజి శీను కొండల్ రెడ్డి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## త్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఆమనగల్ బస్టాండ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు




ఆమనగలు ప్రతినిధిఏప్రిల్ 5 ప్రజా దర్బార్ . ఆమనగల్ పట్టణంలోని సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం దాహార్తిని తీర్చే మహోత్సవ మైనటువంటి కార్యక్రమాన్ని ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు అన్నారు గత ఎన్నో సంవత్సరం నుండి సత్య సాయి సేవ సమితిలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ ఒకటి వరకు చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రయాణికులకు చిరు వ్యాపారస్తులకు దాహార్తిని తీర్చే సత్యసాయికి మంచి పేరు నటువంటి సంస్థని ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు కొనియాడారు ప్రధమంగా సత్య సాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేసి అనంతరం పూజా కార్యక్రమంలో డాక్టర్ పుల్లయ్య ప్రారంభ కార్యక్రమంలో అన్నారు సత్యసాయి శ్రీశైలం ఆలేటి నారాయణ రాము ప్రభాకర్ పి శ్రీనివాసులు సంజీవ్ కుమార్ అప్పం తిరుపతయ్య దాస శ్రీనివాసులు విజయ్ గోల్డ్ బ్రహ్మం నాగిల్ల శ్రీశైలం గోల్డ్ రాము సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన యువనేత కుంజా సూర్య



మంగపేట. ఏప్రిల్ 6 ( ప్రజాదర్బార్): మంగపేట మండలం లోని రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రీ పుల్లయ్య - వెంకటరమణ దంపతుల మూడవ కుమార్తె కర్రీ మౌనిక పవన్ ల వివాహనికి హాజరై నూతన వధు వరులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఓ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ధనసరి అనసూయ సీతక్క కుమారుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ (కోఆర్డినేటర్ ) కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి కోడం బాలకృష్ణ,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, కోడం రాము,గంగేర్ల రాజారత్నం, కాపుల నాగరాజు, కర్రీ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## రబ్ కి పోటీలకు . ఎంపికైనటువంటి రేవంత్ ను ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ పాపిశెట్టి రాము

ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 6 ప్రజా దర్బార్, ఆమనగల్ మండలంలోని చంద్రాన్ పెల్లి తండకు చెందినటువంటి రేవంత్ ను రబ్ ఫ్బి పోటీలకు ఎంపికైన నేపథ్యంలో ఆమనగల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము ఘనంగా సన్మానించారు ఆటపాటల యందు ఉత్సాహం ఉన్నటువంటి యువకులకు అన్ని రంగాల్లో సహాయ శాఖలో అందజేయడం జరుగుతుందని శెట్టి రామకృష్ణ తెలియజేశారు సన్మాన కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు భాష పాల్గొన్నారు



# ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

## ప్రజలనుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా సత్య శారద




వరంగల్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 06 సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వచ్చే వినుతులను సత్వరం పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యసాయి కదా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు.

ఈ సందర్భంగా సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 150 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు చెందినవి 58, జీడబ్ల్యూఎంసీ (+ఔవీజ)కి చెందినవి 27, ఇతర శాఖలకు సంబంధించినవి 65 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో వినూత్నంగా, దరఖాస్తుదారుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు జూమ్ వీడియో కాల్ ద్వారా సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమన్వయం చేసి, దరఖాస్తుదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అదేవిధంగా, వృద్ధులకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తుదారులకు సహాయార్థం, రిటైర్డ్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసి, వారి సమస్యలను తెలుసుకుని లిఖితపూర్వకంగా దరఖాస్తులు తయారు చేసి అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి ఆలస్యమవడంతో, దరఖాస్తుదారులకు అరటిపండ్లను మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. దీనిపై దరఖాస్తుదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై.వి. గణేష్, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీఎంహెచ్ఓ డా. సాంబశివరావు, డీపీఓ కల్పన, విద్యాశాఖ అధికారులు, తదితర జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనానికి మండల కమిటీ ఏర్పాటు



జిన్నారం, ఏప్రిల్ 6,(ప్రజాదర్బార్): జిన్నారం మండల పరిధిలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమితి పదవులను ప్రకటించారు.గౌరవాధ్యక్షులుగా జహంగీర్ రెడ్డి (ఊట్ల), అధ్యక్షుడిగా సత్యనారాయణ (అండూర్) బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యదర్శులుగా వడ్ల ఆనంద్ (జిన్నారం), గొర్ల శ్రీనివాస్ (పెద్దమ్మగూడేం)లను నియమించారు. ఉపాధ్యక్షులుగా వెంకట్ రెడ్డి (జంగంపేట), వినయ్ (వావిలాల), వెంకటేష్ (రాళ్లకత్వ)లను ఎంపిక చేశారు. కార్యదర్శులుగా రమేష్ (ఊట్ల), రవి గౌడ్, ధర్మారం (జిన్నారం)లను నియమించారు. కోశాధికారిగా నల్ల మధు (దాడిగూడెం)ను బాధ్యతలు అప్పగించారు.ఇవాళ ప్రకటించిన ఈ కమిటీలో పై సభ్యులతో పాటు మరో 25 మంది సభ్యులను చేర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. సమితి ద్వారా సమ్మేళన ఏర్పాట్లను సమగ్రంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు అండూర్ సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ నెల 19వ తేదీ ఉదయం 9:30 గంటలకు జిన్నారం పరిధిలోని ఎన్ఎస్ఆర్ గార్డెన్‌లో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం నుండి, ప్రతి ఇంటి నుండి హిందువులు పెద్ద సంఖ్యలో హాజరై హిందూ ఐక్యతను, శక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన హిందూ బంధువులు పాల్గొని సమ్మేళన విజయానికి తమ మద్దతు తెలిపారు.

## ఏప్రిల్ 14న బహుజన ఓరుగల్లు

# పోరు గర్జన సభను విజయవంతం చేయాలి

### బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు నిర్మాల రత్నం- బహుజన ఓరుగల్లు -పోరు గర్జన సభ కరపత్రాల ఆవిష్కరణ

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్): ఏప్రిల్ 14న వరంగల్‌లోని కేడీసీ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహుజన ఓరుగల్లు పోరు గర్జన సభను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు నిర్మాల రత్నం పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఇదునూరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోరు గర్జన సభ కరపత్రాలు గోడపత్రాలను నీర్మాల రత్నం, జనగామ జిల్లా అధ్యక్షులు మడి పడగ చంద్రశేఖర్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు సాధించడానికి బహుజనుల ఐక్యత అత్యంత కీలకమని తెలిపారు. ఈ బహుజన ఓరుగల్లు పోరు గర్జన సభ ద్వారా బహుజన శక్తిని ఏకీకృతం చేసి,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఛలో వరంగల్ సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.గ్రామ స్థాయి నుండి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి,భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.అలాగే ప్రస్తుత ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ బీఎస్పీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా ఈ సభ నిలుస్తుందని తెలిపారు. బహుజనుల హక్కుల సాధనకు ఈ సభ ఒక కీలక మలుపు అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సామాన్యుడిలా నేలపై కూర్చొని భోజనం చేసిన ఎమ్మెల్యే

### - వెల్లి విరిసిన ఆత్మీయత- వినేత్వంగా సన్న బియ్యం వార్షికోత్సవ వేడుకలు. -ఆకట్టుకున్న సహపంక్తి భోజనం

మిర్యాలగూడ ఏప్రిల్ 6 ( ప్రజా దర్బార్):–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఈ వార్షికోత్సవ వేడుకలను వినూత్నంగా సోమవారం నిర్వహించారు. సన్న బియ్యం పథకం ద్వారా పేదలకు అందుతున్న మేలును చాటి చెప్పేలా సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. స్వయంగా శాసనసభ్యులు భోజనాలను వడ్డించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి సామాన్య లబ్ధిదారుల మధ్యన కూర్చొని సహపంక్తి భోజనం చేయడం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రెండు కోట్ల 55 లక్షల విలువచేసే సిఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులకు ప్రజలకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి అందరూ ఒక్కటే అనే భావనను ఈ కార్యక్రమం చాటి చెప్పిందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారుల కృషి ప్రజల సహకారాన్ని కొనియాడారు. ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా




నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు సన్న బియ్యం పథకం ద్వారా సామాన్యుడికి నాణ్యమైన ఆహారం అందుతుందని తెలిపారు రాబోయే రోజుల్లో మిర్యాలగూడ ను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం అని చెప్పారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్స్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి ఏనుగల్లు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం



పర్వతగిరి (ప్రజాదర్బార్) ఏప్రిల్ 6:పర్వతగిరి మండలంలో రైతులకు మద్దతుగా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పర్వతగిరి మార్కెట్ యార్డ్‌తో పాటు ఏనుగల్లు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన, దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే పంటను విక్రయించాలని సూచించారు. క్వింటాల్‌కు రూ.2400 కనీస మద్దతు ధర అందిస్తామని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్‌లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



రాజేంద్రనగర్ ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్) రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్‌పూర్ 122వ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బూత్ నంబర్ 154 పరిధిలోని పోచమ్మ దేవాలయం సమీపంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ ఉదయ్ గౌడ్,నాగరాజు రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీజేపీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడిన నాయకులు దేశ అభివృద్ధి,ప్రజల సంక్షేమం, పారదర్శక పరిపాలన లక్ష్యాలతో బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. దేశభక్తి,అభివృద్ధి ప్రధాన సిద్ధాంతాలుగా తీసుకుని పార్టీ దేశవ్యాప్తంగా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు.భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దే దిశగా పార్టీ ముందుకు సాగుతోందని,ప్రతి కార్యకర్త సమాజ సేవలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తరింపజేస్తూ,సంస్థను మరింత బలపరచాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్,బండ్లగూడ ప్రధాన కార్యదర్శి పవన్ సాయి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,నర్సింగ్ రావు, భాస్కర్ రెడ్డి,స్వామి,ప్రవీణ్ గౌడ్,సాయిరెడ్డి,వెంకటేశ్, పవన్ బాబు,శంకరయ్య, అశోక్,శేఖర్,గణేష్,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చౌటుప్పల్ ఏప్రిల్ 6 (ప్రజా దర్బార్ )చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లోని లక్కారం క్యాంప్ ఆఫీస్‌లో ఈరోజు మున్సిపల్ అధ్యక్షులు లిసుర్వి నరసింహ గౌడ్‌లి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లిశ్రీ ఉబ్బ వెంకటయ్యలి, మున్సిపల్ వైస్ చైర్మన్ లిశ్రీ గోషిక వినయ్ కుమార్‌లి హాజరయ్యారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చూస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, ఉమామహేశ్వరి సాయిలు, బద్రి గాలయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చింతల సాయిలు మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఓబిసి అధ్యక్షులు ఆవుల యేసు ఉడుగు రమేష్, కళ్లెం దయాకర్ రెడ్డి బండమీద వెంకటేష్ రావుల స్వామి, ఉదరి నరసింహ దొనకొండ కృష్ణ మదన్ గోపాల్, యూసఫ్, కొండూరు ధర్మేందర్ గౌడ్, పర్న్ శివారెడ్డి, వీరమల్ల సత్తయ్య సుర్కంటి చిన్న వెంకటరెడ్డి ఊదరి యాదయ్య మారుపాక ప్రభాకర్ గౌడ్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం కోసం చక్కని ఆహారం, నడక తప్పనిసరి

## మున్సిపల్ కమీషనర్ బాలాజీ






కొత్తూరు, ఎప్రిల్ 06 (ప్రజా దర్బార్): ఆరోగ్యకరమైన ఆహారం పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవాలని కొత్తూరు మున్సిపల్ కమీషనర్ బాలాజీ సూచించారు. సోమవారం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొత్తూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రం లోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కొత్తూరు వైద్యాధికారి డా, స్ఫూర్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ బాలాజీ మాట్లాడుతూ పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రోటీన్లు (చేపలు, పప్పులు, గింజలు) తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులను చేర్చుకోవాలని అన్నారు. ప్రాసెస్ చేసిన ఆహారాలు, అధిక చక్కెర, ఉప్పు అనారోగ్యకరమైన కొవ్వులను తగ్గించడం ద్వారా గుండె జబ్బులు, మధుమేహం మరియు క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రతి భోజనంలో ఆకుకూరలు, రంగురంగుల పండ్లు కూరగాయలు ఉండేలా చూసుకోవాలని ఇవి ఫైబర్ విటమిన్లకు మంచి వనరులని అన్నారు. తెల్లటి బియ్యం లేదా మైదాకు బదులుగా బ్రౌన్ రైస్, ఓట్స్, జొన్నలు, రాగులు వంటి తృణధాన్యాలను తినడం ద్వారా బలమైన పౌష్టిక ఆహారం పొందవచ్చని తెలిపారు. పప్పుధాన్యాలు, కిడ్నీ బీన్స్ (రాజ్మా), చేపలు, కోడిగుడ్లు, మరియు తక్కువ కొవ్వు ఉన్న మాంసాహారాన్ని ఆహారంలోభాగం అని పేర్కొన్నారు. వంట కోసం ఆలివ్ నూనె లేదా కనోలా నూనె వంటి ఆరోగ్యకరమైన నూనెలను ఉపయోగించాలని సూచించారు. ప్రతిరోజూ తగినంత పరిమాణంలో, సుమారు 10 గ్లాసుల నీరు త్రాగడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. పంచదార, మిఠాయిలు మరియు శీతల పానీయాలు తగ్గించాలని అన్నారు. ప్యాక్ చేసిన స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్ మరియు వేపుళ్లు. అధిక ఉప్పు మరియు ప్రాసెస్ చేసిన మాంసం తినడం వల్ల ఆరోగ్యం పాడయ్యే ప్రమాదం ఉందని అయన హెచ్చరించారు. ఆరోగ్యకరమైన నడక అనేది శరీరానికి అవసరమైన అతి ఉత్తమమైన, సులభమైన వ్యాయామం. ప్రతిరోజూ 30,60 నిమిషాల పాటు, వారంలో 5 రోజులు వేగంగా నడవడం వల్ల గుండె జబ్బులు, మధుమేహం, అధిక రక్తపోటు వంటి వ్యాధులను నివారించవచ్చని అన్నారు. నడక ఒత్తిడిని తగ్గించి, ఎముకలను బలంగా ఉంచడంతో పాటు, బరువు నియంత్రణలో ఉంచడానికి సహాయపడుతుందని తెలిపారు . క్రమం తప్పకుండా నడవడం వల్ల హృదయ స్పందన రేటు పెరిగి, గుండె కండరాలు బలపడి రక్తపోటు తగ్గుతుందని అన్నారు . నడక శరీరంలో అధికంగా ఉన్న క్యాలరీలను ఖర్చు చేసి, స్థూలకాయాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని అన్నారు . ఉదయపు నడక మానసిక ఒత్తిడిని డిప్రెషన్‌ను తగ్గించి, ఉల్లాసాన్ని ఇస్తుందని నడక ఎముకల సాంద్రతను పెంచి, కీళ్ల నొప్పులను తగ్గిస్తుందని ప్రతిరోజూ నడవడం వల్ల నిద్రలేమి సమస్య తగ్గి, ప్రశాంతమైన నిద్ర పడుతుందని తెలిపారు. ఉదయం లేదా సాయంత్రం వేళల్లో నడవడం మంచిదని ఖాళీ సమయాన్ని బట్టి ఎప్పుడైనా నడవవచ్చని సూచించారు . సామాన్య నడక కంటే కొంచెం వేగంగా నడవాలని నడవడానికి సౌకర్యవంతమైన బూట్లు ధరించాలి. నడకకు ముందు, తర్వాత తగినంత నీరు తాగాలని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సిహేచ్, అరుంధతి, వైద్యాధికారులు ఎం. దీప్తి, రాజేశ్ బాబు, సీహెచ్ ఓ నాగేశ్వర్, సూపర్ వైజర్, అనసూయ, ఏఎన్ఎంలు, ఆషా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్బావ దినోత్సవం



చౌటుప్పల్ ఏప్రిల్ 6 (ప్రజా దర్బార్ ) భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కదారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఈరోజు 46వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పతాకం మున్సిపల్ కార్యాలయంలో ఎగరవేయడం జరిగింది. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పార్టీ స్థాపించి 46 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ యొక్క మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు దిండు భాస్కర్ 2వ వార్డ్ కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య 6 వ కౌన్సిలర్ ఆలే శ్రీలత చిరంజీవి 18వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బుడ్డ సురేష్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి కాసుల వెంకటేశం గౌడ్ ఉడుగు వెంకటేశం గౌడ్ కడారి ఐలయ్య యాదవ్ గోషిక పురుషోత్తం వరగంటి భాను ప్రకాష్ వంగాల రాము గుండెబోయిన వేణు బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్ ఇటికాల దామోదర్ రెడ్డి మార్గం స్వామి కాసోజు కనకాచారి గోషిక ధనుంజయ గోశిక భావన ఋషి మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అబ్బాయి పాలెం లో ఉపాధి పనులు తనిఖీ

## – డి ఆర్ డి ఓ పి డి జి మధుసూదన్ రాజ్..




మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 6 :– మహబూబాద్ జిల్లా మరిపెడ మం డలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం డి ఆర్ డి ఓ పి డి జి మధుసూదన్ రాజ్ నేతృత్వంలో రాష్ట్ర కమిషనర్ కార్యాలయ అధికారులు ఎస్ పి ఎం జి పావుల సుందర్ రాజ్, ఎస్ పి ఓ జి రఘువీర్, తో కలిసి ఆయన పనులను పరిశీలించారు. అబ్బాయిపాలెం గ్రామంలో జరుగుతున్న పనుల వద్దకు వెళ్లి విబిజిరాంజీ పథకంలో నూతనంగా వచ్చిన ఎన్ ఎంఎం ఎస్ (నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం) ద్వారా రెండు సార్లు ఫోటో స్కానింగ్ ద్వారా కూలీలు ఉపాధి ఉద్యోగులకు ఎదురవుతున్న ఇబ్బం దుల పై అధికారులు అధ్యయనం చేశారు. పని వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడి వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఉపాధి పథకాన్ని పేరు మార్చడం ఇందులో సిస్టం చేంజ్ చేయటం పై అధికారులకు కూలీలు అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఈ పని వద్ద సౌకర్యాలు ప్రభుత్వం కల్పించడం లేదని, మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అయినా దాని నుండి కేంద్ర ప్రభుత్వం తప్పు కుంటుందని మెట్లు అధికారులకుమొరపెట్టు కున్నారు. కనురెప్పల ద్వారా ఫోటోస్ స్కానింగ్ రాక అనేకమంది కూలీలుసతమవుతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . చేసిన పనికి డబ్బులు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వేణుగోపాల్ రెడ్డి, అబ్బాయి పాలెం గ్రామ సర్పంచ్ బోడ సోమన్న, ఏ పీ ఓ భీమ్లా నాయక్, ఈసీ నెహ్రూ, టెక్నికల్ అసిస్టెంట్లు సంతోష్, రమేష్, రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, గ్రామ కారోబార్ అలవాల యాదగిరి, ఉపాధి కూలీలు తదితరులు ఉన్నారు

# భాజాపాతోనే దేశ అభివృద్ధి భాజాపా అంటేనే అందరికీ సామాన్యాయం

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-భాజపా మండల అధ్యక్షులు పంతులు హరీష్



కొల్చారం., ఏప్రిల్ 6:( ప్రజా దర్బార్) భారతీయ జనతా పార్టీతోనే దేశ ప్రజలందరికీ సమాన న్యాయం జరుగుతుందని భాజపా మండల శాఖ అధ్యక్షులు పంతులు హరీష్ స్పష్టం చేశారు. సోమవారం నాడు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో కమలం జెండా ఆవిష్కరించి భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని రాంపూర్, కిష్టాపూర్, చిన్న ఘనాపూర్, రంగంపేట, ఏటిగడ్డ మాందాపూర్ గ్రామాలలో బూత్ లెవెల్ అధ్యక్షులు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంతులు హరీష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. దేశ ప్రజలందరికీ సమాన న్యాయం కల్పిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. మైనార్టీ సోదరీమణులకు త్రిపుల్ తలాక్ తో న్యాయం చేశారని గుర్తు చేశారు. ఇరాన్ ఇరాక్ దేశాల యుద్ధంతో ఇతర దేశాల ప్రజలు పెట్రోల్ గ్యాస్ కోసం అల్లాడుతున్నారు. భారతదేశంలో మాత్రం ఎలాంటి కొరత లేకుండా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సరఫరా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఊశయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎంచర్ల శేఖర్ యాదవ్, గ్రామ ఉప సర్పంచ్ చందాపురం నిర్మల శేఖర్, రాంపూర్ మాజీ ఎంపీటీసీ యాదగిరి , కిష్టాపూర్ బీజేపీ బూత్ అధ్యక్షుడు సాదుల దుర్గాప్రసాద్ ఎంబరి శేఖర్ యాదవ్, రాంపూర్ బూత్ అధ్యక్షులు ఆకుల కృష్ణ, మల్కే మల్లేశం, సాదుల సాయిరాజ్, షేర్ పల్లి షేకులు, ఉసికె నర్సింలు అంకం నాగరాజ్, తలారి నరేష్, పులబోయిన పెంటయ్య, కమ్మరి సాయికిరణ్, కార్యకర్తలు నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య, భద్రతా అంగన్వాడీ లక్ష్యం

## మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్.



కొత్తూరు, ఎప్రిల్ 06 (ప్రజా దర్బార్): అంగన్‌వాడీ పిల్లల ఆరోగ్య భద్రత కోసం దేశ వ్యాప్తంగా అంగన్వాడీ పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు కొత్తూరు మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ అన్నారు. అంగన్వాడీ సంవత్సరం ఉత్సావాలలో భాగంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ రైల్వే కాలనీలో తిమ్మాపూర్, కుమ్మరి గూడ గ్రామాల అంగన్వాడీల పిల్లల సమావేశం అంగన్వాడీ సిడిపిఓ ఉదయ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా వైస్ చైర్మన్ డోలి రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డోలి రవీందర్ మాట్లాడుతూ ఐసీడిఎస్ (సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం) కింద పనిచేస్తాయని 6 సంవత్సరాల లోపు పిల్లలకు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, ప్రీ,స్కూల్ విద్యను అంగన్వాడీ కేంద్రల ద్వారా అందిస్తుందని అయన వివరించారు. బాల బాలికలకు, గర్బవతులకు (ముఖ్యంగా పేద వారి పిల్లలకు, పేద మహిళలకు) పుష్టికరమైన ఆహారము (సంపూర్ణ ఆహారము) అందటంలేదని, వారికి పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో భారత ప్రభుత్వము కేంద్రాల వ్యవస్థను ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలోని ఉపాధ్యాయులు ఎంతో ఓర్పు, సహనంతో సేవలు అందించడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ఉపాధ్యాయులకు సిబ్బందికి జీతాలు పెంచి వారికీ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పీర్లగూడెం మాధవి గౌడ్ ,చింతకింది చంద్రకళ గౌడ్, ఉపాధ్యాయులు భాస్కర్, శ్రీలత, వన్నాడ శివ, పాశం కృష్ణ, నాట్కో ట్రస్ట్ సూపర్ వైజర్ ఉమా, జ్యోతి, అంగన్వాడీ ఉపాధ్యాయులు రాములమ్మ, స్వరూప, జయమ్మ, స్టేషన్ తిమ్మాపూర్ సుజాత, సునీత, నాట్కో ట్రస్ట్ టీచర్స్ శ్వేత, వరలక్ష్మి, మాధవి, మరియు అంగన్వాడీ విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి విజ్ఞప్తుల సత్వర పరిష్కారం చూపాలి వివిధ సమస్యలపై ప్రజల నుండి 98 దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్ ప్రతినిధి, ఏప్రిల్ 6: ( ప్రజా దర్బార్) ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాల మహిళల పెళ్లికి ఆర్ధిక సహకారమే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్

## - పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి-తొర్రూరులో కళ్యాణలక్ష్మి--షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్): నిరుపేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లికి ఆర్థిక సహకారం అందించాలని దుడ సంకల్పంతోనే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కొనసాగుతుందని ప్రతి నిరుపేద ఇంటికి ఆర్థికంగా సహకరించాలనే ద్రుడ సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతుందని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద చెక్కులు మొత్తం 135 మంది లబ్ధిదారులకు కలిపి రూ. 1,35,15,666 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలవడం కోసం ప్రభుత్వం కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలపై పడే వివాహ ఖర్చు భారాన్ని తగ్గించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు తమ కుటుంబాలను సంతోషంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల పొలాలకు బాట కోసం చేయూత అందించిన నేతలు



మాడ్గుల ఏప్రిల్6(ప్రజాదర్బార్ ) మండలం లోని కలకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతులు పొలంలోకి ప రాకపోకలకు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడంతో రైతుల ద్వారా సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏమి రెడ్డి జయపాల్ రెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె పవన్ కుమార్ రెడ్డి, తమ సొంత డబ్బుల తో మూడు కిలోమీటర్లు రోడ్డు మరమ్మతు లు చేపట్టారు, ఈ సందర్భంగా రైతులు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. రైతులు మాజీ వార్డ్ మెంబర్ పులి కరుణాకర్, వార్డు నెంబర్లు పల్లె నరేష్, కలకొండ ఆంజనేయులు, మాజీ వార్డ్ మెంబర్ పులి రాములు, రైతులు కురుమ శ్రీశైలం, కుడుతాల వెంకటయ్య, ముక్తాల తానయ్య, పులి శ్రీను, పులి సురేష్, ఎస్ కె సైదుల్, ఎస్కే నిరంజన్, ఉడుతాల శీను, పులి వెంకటయ్య, గుడిసె సురేష్, బిఆర్ఎస్ నాయకులు పులి కొండల్, మల్లేష్ యాదవ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం




మద్దూర్, మండల్ ఏప్రిల్ 6 (ప్రజా దర్బార్) (మద్దూరు): మద్దూరు, మండల పరిధిలోని హన్మ్య నాయక్ తండాలో సోమవారం సర్పంచ్ రాజు నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం గృహప్రవేశంలో పాల్గొన్న అతిథులకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు లక్ష్మీబాయి శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సొంతింటి కోసం కలలు గన్న పేదలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి, యనముల రేవంత్ రెడ్డి వచ్చాక ఆ కల నిజమవుతుందన్నారు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో, కోస్గి మార్కెట్ చైర్మన్, ముద్ది భీములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గుళ్ళ నరసింహ, సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ రమేష్ నాయక్, సర్పంచ్ దశరథ్, సర్పంచ్ కిషన్ నాయక్, నాయకులు, జంగం బాబు, అనిల్ నాయక్, శ్రీను నాయక్, ఎండి మౌలాలి, రాజు నాయక్, దేవేందర్, హౌసింగ్ డిఇ, హరికిషన్ నాయక్, ఏయి శాంత కుమార్, పంచాయతీ కార్యదర్శి, స్వరూప, శ్రీనివాస్, షాజిల్, తదితరులు పాల్గొన్నారు,

# బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు

## -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా

**పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 6:**సంఘ సంస్కర్తగా, దళితుల పక్షపాతిగా బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు నేటితరానికి ఆదర్శమని లిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జివన్ రామ్ 119వ జయంతిని ఆదివారం స్థానిక బస్ స్టాండ్ సెంటర్ నందు బాబూ జగ్జివన్ రామ్ విగ్రహ నిర్మాణం కమిటీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సాబీర్ పాషా తొలుత జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యుదయానికి అహర్నిశలు కృషి చేశారని, మహాణీయుల్లో జగ్గీవన్ రామ్ ప్రముఖుడన్నారు. భారతదేశ తొలి ఉ ప ప్రధాన మంత్రిగా నిస్వార్ధంగా సేవలందించారని, మచ్చలేని నాయకుడిగా పేరు సంపాదించుకున్నాడన్నారు. నాలుగు దశాబ్దాలుగా పార్లమెంటేరియన్ గా ప్రజల పక్షాన వారి గళాన్ని వినిపించి ప్రజలు, నిమ్నజాతి సంక్షేమకోసం అహర్నిషలు కృషి చేశారన్నారు. అసమానతలు లేని సమాజ స్థాపనకోసం జగ్జీవన్ రామ్ పరితపించాడని అన్నారు. అయన అందించిన సేవలకు గుర్తింపుగా దేశ ప్రజలు బాబూజీగా నామకరణం చేశారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని కులరక్కసిని పారద్రోలేందుకు కృషి చేయాలని, రాజ్యంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, నామ కీర్తి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, నాయకులు ౹ాూ రెహమాన్, ఆవుల సతీష్, ఆలపాటి ప్రసాద్, నరేంద్ర, రామారావు, సంజీవరావు, వెంకటేష్, దినేష్, నరేష్, పండు, వెంకటరత్నం, రాజేష్, జిలానీ, రమేష్, బాలాజీ, తులసి రామ్, బాబురావు, కోమటి శ్రీను, అల్లి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు కాల్వ భాస్కర్, కొత్తపల్లి సోమయ్య, దండోర శ్రీను, కత్తి శ్రీను, సందీప్, దేవీలాల్, రమేష్ నాయక్, కాల్వ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.పాల్వంచ ఆర్టీసీ బస్ స్టేషన్ను సందర్శించిననాగిరెడ్డి (ఐ పి ఎస్ ) పాల్వంచ బస్టాండ్ సందర్శించినతెలంగాణ జి ఎస్ ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి ఐ పి ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పాల్వంచ బస్టాండ్ లోని పలు సమస్యలపై వినతి పత్రాన్ని టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల



రంగారావు, ఫోరమ్ ఫర్ బెటర్ పాల్వంచ పాటిబండ్ల అభినవ్,లు వినతి పత్రాన్ని అందజేశారు.బస్టాండ్ లోని పలు సమస్యలపై సీఎండీ తో చర్చించిన కార్పొరేటర్లు అడుసుమిల్లి సాయిబాబా , వీసంశెట్టి విశ్వేశ్వరరావు, సింధు తపస్వి, దంతెబోయిన నరేష్, ధర్మసోత్ నరేష్ మరియు కొల్లి శ్రీనివాస్ రావు,తెలిపారు.ఈ మేరకు ఎండీ సానుకూలంగా స్పందిస్తూ పార్కింగ్ సమస్య అయినటువంటి ఫెన్సింగ్ తొలగించమని ఆదేశాలు ఇచ్చారు. మిగతా సమస్యలు త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు

# వాంకిడి విద్యార్థుల ప్రతిభా పటిమ

## - మోడల్ యునైటెడ్ నేషన్స్‌లో వాంకిడి విద్యార్థుల సత్తా



**వాంకిడి ప్రజా దర్బార్ ఏప్రిల్ 6** ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమంలో వాంకిడి విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు. పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ వాంకిడి పాఠశాలకు చెందిన విద్యార్థి జాడే ప్రజ్ఞాన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో జాడే ప్రజ్ఞాన్ ప్రథమ బహుమతి సాధించగా, లోబడే అఖిల ద్వితీయ బహుమతిని అందుకున్నారు. అలాగే ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను పరీక్షించే స్పెల్ బీ పోటీల్లో కూడా జాడే ప్రజ్ఞాన్ మొదటి స్థానం దక్కించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా వాతావరణ మార్పుల కారణాలు, నివారణ చర్యలపై మోడల్ యునైటెడ్ నేషన్స్ వేదికగా చర్చలు నిర్వహించారు. విద్యార్థులకు గైడ్ టీచర్లుగా కిల్లి వెంకట్రావు, నాగరాజు, శ్రీనివాస్ కుమార్ మార్గనిర్దేశం చేశారు. ఒకే పాఠశాలకు చెందిన జాడే ప్రజ్ఞాన్ జిల్లాస్థాయిలో మూడు బహుమతులు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నటరాజ్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# కార్మిక ఉద్యమ నేతకు ఘన నివాళ్లు

**దుబ్బాక, ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్)**సీఐటీయు వ్యస్థాపక అధ్యక్షుడు బీటీ రణదేవే 32వ వర్ధంతి సందర్భంగా సోమవారం దుబ్బాకలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ...బి.టి రణదివె అసామన్య పోరాటం, బ్రిటిష్‌కు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారనీ బ్రిటిష్ కాలంలోనే బొంబాయిలో కార్మిక సంఘాలు స్థాపించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారనీ తెలిపారు. భారత దేశంలో మొట్టమొదటి అఖిల భారత ట్రేడ్ యూనియన్ జాతీయ నాయకుడిగా 1970లో ఏర్పడిన నాటి నుండి 1991 వరకు సిఐటియు కు అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారన్నారు. కార్మికుల ప్రయోజనాలే తప్ప సొంత జీవితం పట్ల ఆసక్తి లేని నిస్వార్ధ నేతనీ కొనియాడారు. కార్మికోద్యమం పట్ల తన నిబద్ధతకు.క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. నిరాడంబరంగా ఉండటం ఆయనకు ఉన్న మరో ఉత్తమ లక్షణం, సౌకర్యాలకు అలవాటుపడితే సోమరిగా మారి,విప్లవ బాధ్యతలు నెరవేర్చలేమని ఆయన చెప్పేవారన్నారు.బి.టి.ఆర్ మహా ధైర్యశాలి.తన జీవితాంతం కార్మికవర్గ ఐక్యత కోసం కృషి చేశారనీ కార్మికవర్గం ఐక్యంగా ఉండాలని ప్రయత్నించారనీ తెలిపారు. 1974లో రైల్వే కార్మికులను ఐక్యం చేసి, రైల్వే కార్మికుల పోరాటంలో ప్రధాన పాత్ర పోషించారనీ, కార్మిక, కర్షక ఐక్యత కోసం బిటిఆర్ ఎనలేని కృషి చేశారన్నారనీ తెలిపారు.కేంద్రం బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక



విధానాలతో 29 రకాల కార్మిక చట్టాల రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తూ మోసం చేస్తుందని విమర్శించారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం విధానాల వలన కార్పొరేట్ల ఆస్తులు ఇబ్బడి ముబ్బడిగా పోగుబడుతున్నాయని,మరోపక్క ఆకలి, పేదరికం,ఆకలి చావులు, రైతాంగ ఆత్మహత్యలు, నిరుద్యోగం రోజు రోజుకు పెరుగు తున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్య కార్మికోద్యమాన్ని నిర్మించడమే బిటిఆర్ మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, ఎల్లారం రవీందర్, కృష్ణారి ,చెట్టు శ్రీనివాస్, సాజిద్, కంపె ఎల్లయ్య, ఎండి సాదిక్, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ లేని ఆహారంతో ఆరోగ్యం పదిలం

**గద్వాల ఏప్రిల్ 6 ప్రజాదర్బార్:**ఫుడ్ పాయిజన్ అయితే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రజలు కల్తీ లేని ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మొదటిరోజు సోమవారం ఫుడ్ సేఫ్టీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. గద్వాల గాంధీ చౌక్ లోని పాత డిఎంహెచ్వో కార్యాలయం వద్ద అదనపు కలెక్టర్ జెండా ఊపి ఫుడ్ సేఫ్టీ కి సంబంధించిన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఇంట్లో కూడా ఎప్పటికప్పుడు వేడిగా వండుకొని భుజించాలన్నారు.ఆహారాన్ని వండే ముందు చేతులను, పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కృత్రిమ రంగులు ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని, అవి కిడ్నీలను దెబ్బతీస్తాయని తెలిపారు. జిల్లాలో ఫుడ్



సేఫ్టీ అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారని, వీరికి సంబంధిత ఇతర శాఖల అధికారులు అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఫుడ్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, సీసీ వెంకటేష్, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ తగాదాలో పోలీసుల జోక్యంతో గణేష్ రెడ్డి వల్ల ప్రాణహాని...

## - ఇటికాల కొండల్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆవేదన..

**మాడ్గుల ఏప్రిల్ 6 ( ప్రజా దర్బార్ ):** మాడ్గుల మండలంలోని ఆవురుపల్లి గ్రామానికి చెందిన ఇటిక్యాల కొండల్ కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులకు ఫైనాన్షియర్ గణేష్ రెడ్డికి స్థానిక సీఐ తోడ్పాటు వల్ల ప్రాణహాని ఉందని తాహాసిల్దార్ కార్యాలయం ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన అవసరం నిమిత్తం సర్వే నెంబర్ 239 తో పాటు పలు సర్వే నెంబర్లలోని 24 ఎకరాల వ్యవసాయ భూమిని హైదరాబాద్ కు చెందిన గణేష్ రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారికి రిజిస్ట్రేషన్ చేసి కోటి రూపాయలకు పైగా అప్పుగా తీసుకున్నానని ఆయన చెప్పారు. తీసుకున్న అప్పును ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారికి అప్పు చెల్లించిన అనంతరం తన భూమి తనకు చేయాలని మౌఖికంగా మాట్లాడుకున్నట్లు ఆయన అన్నారు. గణేష్ రెడ్డి అనే వ్యక్తి తన మనసును మార్చుకొని ఎలాగైనా తన పొలాన్ని స్వాధీనం చేసుకోవడానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నాడని వారు వాపోయారు. సోమవారం ఏం జరిగిందో తెలియదు గాని గణేష్ రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి పోలీసులను మా పొలం వద్దకు పంపించి మాతోపాటు మా చుట్టుపక్కల పొలాల వారిని



భయభ్రాంతులకు గురిచేసి పోలీస్ స్టేషన్ కు తరలించి బైండోవర్ నెపంతో ఇబ్రహీంపట్నంలోని ఆర్డీవో కార్యాలయానికి తరలించి అక్కడ ఏం జరిగిందో తెలియదు గానీ మరల మాడుగుల తాహా సిల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేయాలనే ఆలోచనతో సీఐ వేణుగోపాలరావు తరలించారని వారు అన్నారు. సివిల్ తగాదాలో పోలీసులు అక్రమంగా సంబంధం లేని మా కుటుంబ సభ్యులను మా పక్కన ఉన్న వ్యవసాయ పొలానికి సమీపంలోని రైతులను నానా ఇబ్బందులకు గురి చేయడం తగదని ఫైనాన్సర్ పోలీసుల చేతుల నుండి రక్షించాలని కొండల్ రెడ్డి కోరారు.

# చిన్న కాలేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ రైతులను సమన్వయం చేయాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 6.** చిన్న కాలేశ్వరం ప్రాజెక్ట్‌కు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను రైతులను సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో భూ సేకరణ ప్రక్రియపై రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్ మరియు మెగా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుకు భూములు అవసరమైన గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణకు ముందస్తుగా షెడ్యూల్ రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభల్లో రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న కాలేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భూ సేకరణను దశలవారీగా అమలు చేయాలని, ప్రాధాన్యత క్రమంలో సంబంధిత ప్రాంతాల్లో భూములను సేకరించాలని సూచించారు. ప్రాజెక్ట్‌కు అనుబంధంగా ఉన్న కాలువలు మరియు ఇతర అవసరాల కోసం భూములు సేకరించబడుతున్నట్లు ఆయన తెలిపారు. సాగు మరియు త్రాగునీటి అవసరాలను తీర్చడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎస్డీసి రమేష్,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమకుమారి, ఇరిగేషన్, రెవెన్యూ, మెగా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బస్ స్టాండ్ లోకి బస్సులు వచ్చే విధంగా చేయండి

## - బూర్గంపహాడ్ బస్ స్టేషన్ లో బస్సు ఆపాలని పాల్వంచ వాసి వినతి

**బూర్గంపహాడ్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 6**బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్ స్టేషన్ నందు కొంతకాలం బస్సులు ఆగిన కాల క్రమంలో ఈ బస్ స్టేషన్ లో బస్సులు ఆగకుండా వెళ్తున్నాయి. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రయాణికులు పడికాపులు కాయాల్సిన పరిస్థితులు దాపురించాయి. ఈ క్రమంలో పాల్వంచకు చెందిన సామాజిక కార్యకర్త ఎడ్లపల్లి శ్రీనివాసరావు స్పందించి తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ యారం నాగిరెడ్డికి సోమవారం వినతి పత్రం అందించారు. బూర్గంపహాడ్ తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతంగా ఉందని ఆంధ్ర ప్రాంతానికి వివిధ ప్రముఖ పట్టణాలకు వెళ్లేందుకు తెలంగాణలోనూ దాదాపు అన్ని జిల్లాలకు వెళ్లేందుకు ఈ మార్గం ఉపయోగపడుతుందని ఇక్కడ ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఎదురవుతుందని నిర్మించిన బస్ స్టేషన్ లో యాచకులు, మందు బాబులకు చోరీలకు పాల్పడే వ్యక్తులకు అడ్డాగా మారిందని బస్ స్టేషన్ను తాత్కాలిక మరమ్మతులు చేయించి బస్ స్టేషన్ కు పూర్వ




వైభవం కల్పించాలని తద్వారా మహిళలకు గర్భిణీలకు విద్యార్థులకు ఉద్యోగస్తులకు బస్సుల కోసం నిలబడి నిరీక్షించాల్సిన అవసరం ఉ ఒడదని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ యారం నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బూర్గంపహాడ్ మండల వాసి అయిన యారం నాగిరెడ్డి బస్ స్టేషన్ పునరుద్ధరణకు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. కాగా తమ మండల కేంద్రంలోని బస్ స్టేషన్ ను మండల వాసులైన తాము పట్టించుకోకపోయినా పక్క మండల వాసి పట్టించుకోవడం పట్ల పలువురు సామాజిక సేవ కార్యకర్త ఎడ్ల శ్రీనివాసును అభినందిస్తున్నారు.

# ఉద్యోగులు రిటైర్మెంట్ అనంతరం సామాజిక సేవ చేయాలి

## - కొత్వాల

**పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 6:**ఉద్యోగులు పదవి విరమణ అనంతరం సామాజిక సేవ చేయాలి అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ కె టి పి ఎస్ కర్మాగారంలో ఒ అండ్ ఎం , 5, 7 దశలలో 30 సంవత్సరాలు కార్మిక నాయకునిగా పని చేసి రిటైర్మెంట్ అయినా దెంచనాల రాంబాబుకు పాల్వంచ మండల జగన్నాథపురంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొత్వాల తోఏాటు ఆయన సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు పాల్గొని, రాంబాబుకు శాలువా, పూలమాలలతో సన్మానించారు.కొత్వాల మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం



పట్ల రాంబాబు చూపెట్టిన చొరవను కొనియాడారుఈ కార్యక్రమంలో లిమండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కె టి పి ఎస్,టి ఆర్ వి కె ఎస్ యూనియన్ నాయకులు చారుగుండ్ల రమేష్, తోట కోటేశ్వరరావు, రాసురి శ్రీనివాస్, ముత్యాల రాంబాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, కె రవి కుమార్, నాదెండ్ల రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైనటువంటి గురైనటువంటి సాక్షి విలేకరిని పరామర్శించిన. టిడబ్ల్యూజేఎఫ్. శంకర్

**ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 6 ప్రజా దర్బార్,.** ఆమనగల్ పట్టణంలో నిన్న రాత్రి సమాజానికి గురి అయినటువంటి మాడుగుల సాక్షి విలేఖరి హఫీజ్ వెనుక నుండి బైకు ఢీకొట్టడం వలన ప్రమాదానికి కి గురైనటువంటి రిపోర్టర్ ను న్యూ న్యూ లైఫ్ హాస్టల్లో చేర్పించడం జరిగినది ఢీ కొట్టిన బైక్ వాళ్లను కనుక్కొని హ్యాపీ జూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు టూ వీలర్స్ ఫోర్ వీలర్స్ ఇష్టానుసారంగా వాహనాడపవలన అనేక ప్రమాదంలో జరుగుతున్న సంబంధిత ట్రాఫిక్ పోలీస్ వాళ్ళు ఎవరిని పట్టుకోక న్యాయం చేయలేదని ఆమనగల్లు ట్రాఫిక్ కానిస్టేబుల్ కచ్చితంగా డ్యూటీలో ఉండాలని టి డబ్ల్యూ జే ఎఫ్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు వారిలో నాయకులు శంకర్ దిశ నరేష్ కానుగుల వెంకటయ్య తూర్పు శీను పరామర్శిం



# పాల్వంచ ఆర్టీసీ బస్ స్టేషన్ను సందర్శించిన

## - నాగిరెడ్డి (ఐ పి ఎస్ )

**పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 6:**పాల్వంచ బస్టాండ్ సందర్శించినతెలంగాణ జి ఎస్ ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి ఐ పి ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పాల్వంచ బస్టాండ్ లోని పలు సమస్యలపై వినతి పత్రాన్ని టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల రంగారావు, ఫోరమ్ ఫర్ బెటర్ పాల్వంచ పాటిబండ్ల అభినవ్,లు వినతి పత్రాన్ని అందజేశారు.బస్టాండ్ లోని పలు సమస్యలపై సీఎండీ తో చర్చించిన కార్పొరేటర్లు అడుసుమిల్లి సాయిబాబా , వీసంశెట్టి విశ్వేశ్వరరావు, సింధు తపస్వి, దంతెబోయిన నరేష్, ధర్మసోత్ నరేష్ మరియు కొల్లి శ్రీనివాస్ రావు,తెలిపారు ఈ మేరకు ఎండీ సానుకూలంగా స్పందిస్తూ పార్కింగ్ సమస్య అయినటువంటి



ఫెన్సింగ్ తొలగించమని ఆదేశాలు ఇచ్చారు. మిగతా సమస్యలు త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు

## మనస్తాపానికి గురై యువకుడు ఆత్మహత్య



**జెజ్జంకి ఏప్రిల్ 6 (ప్రజాదర్బార్)** :మనస్తాపానికి గురై బావిలో దూకి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వీరాపూర్ గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....వీరాపూర్ గ్రామానికి చెందిన మారు భాగ్యరెడ్డి(35 )గతంలో లండన్ లో ఉద్యోగం చేసి కరోనా సమయంలో స్వదేశానికి తిరిగి వచ్చాడు. బెంగుళూరు, పూణేలో ఉద్యోగం నిర్వర్తించి, గత రెండు నెలలుగా ఉద్యోగం లేక ఇంటి వద్దనే ఉంటున్నానని తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఆదివారం సాయంత్రం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి తిరిగి రాకపోవడంతో స్థానికులు, కుటుంబ సభ్యులు గాలించడంతో సోమవారం ఉదయం తమ వ్యవసాయ పొలం వద్ద గల బావిలో భాగ్యరెడ్డి మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బావిలో నుండి వెలికి తీశారు.పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఉద్యోగం లేదని తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బోయిని సౌజన్య తెలిపారు.

## సౌర విద్యుత్ ఒప్పందాలు కుదుర్చుకున్న క్వాలిటీ కేర్




**హైదరాబాద్, ఏప్రిల్ 06 (ప్రజా దర్బార్)** : దేశంలో ప్రముఖ ఆరోగ్య సేవల సంస్థ క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రీన్ ఎనర్జీ వైపు కీలక అడుగు వేసిందని క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్ క్యాప్టివ్ సోలార్ ప్రాజెక్ట్ లో భాగంగా ఏఎంపిఐఎన్ ఎనర్జీ, రేడియన్స్ రెన్యూవబుల్స్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. పర్యావరణ ప్రయోజనకర్మమైన ఈ ప్రాజెక్ట్ ఒప్పందాల ద్వారా మొదటి దశలో ఒడిశా, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లోని ఐదు ఆసుపత్రులకు సౌర విద్యుత్ సరఫరా ప్రారంభం అవుతుందని తెలిపారు. 30 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా దీర్ఘకాలికంగా 80 శాతం గ్రీన్ ఎనర్జీ వినియోగంతో విద్యుత్ ఖర్చుల్లో సుమారు 20 శాతం తగ్గింపు దిశగా అడుగు వేస్తున్నట్లు చెప్పారు. రెండో దశలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మూడో దశలో కేరళ, నాలుగో దశలో మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు చేర్చబడతాయని అన్నారు.

# 2034 వరకు కాంగ్రెస్ దే అధికారం..

- నిజాం గడీలను బద్దలు కొట్టింది ఆదిలాబాద్ గడ్డ నుంచే.. - జూన్ రెండులోగా ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ కు శిలాఫలకం వేస్తాం.. - ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.. - గత పాలకులు పదేళ్లలో చేసింది ఏమి లేదు.. అందుకే ఆదిలాబాద్ వెనుకబడి ఉంది... - 1238 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన.. - మళ్లీ డిసెంబర్ లో ఆడబిడ్డలకు చిలక పచ్చ చీరల పంపిణీ.. - పిప్పిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి...



**ప్రజా దర్బార్ ప్రతినిధి ఆదిలాబాద్ ఏప్రిల్ 6:** గడచిన పదేళ్లలో అప్పటి పాలకుల నిర్లక్ష్యంతో ఆదిలాబాద్ పూర్తిగా వెనుకబడిపో యిందని ఇప్పటికే ప్రజాపాలన ప్రభుత్వంలో గడిచిన మూడేళ్లలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తూ ప్రజలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని, 2034 లోను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ బాసర ఆలయాన్ని సందర్శించి బోత్ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా చేపట్టే 1238 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను డిప్యూటీ సీఎం బట్టి మల్లు విక్రమార్క జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర మంత్రులు, స్థానిక శాసనసభ్యుడు అనిల్ జాదవ్, ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, ప్రభుత్వ విప్పులు సలహాదారులు శాసనమండలి సభ్యులు, ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పిసిసి అధ్యక్షుడిగా తాను సీఎల్పీ నాయకుడిగా బట్టి విక్రమార్క తీసుకున్న నిర్ణయాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి బోథ్ నియోజకవర్గంలోని పిప్పిరి గ్రామం నుంచి బట్ట విక్రమార్క సుమారు 14 00 కిలోమీటర్ల పాదయాత్ర పీపుల్స్ మార్చ్ చేపట్టగా, తాను ఇంద్రవెల్లి మండలంలోని అమరవీరుల స్తూపం నుంచి ఆదివాసి గిరిజన దండోరా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గడచిన కాలంలోని అప్పటి గడిల పాలనను గద్దె దించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అనుకున్నట్టే వచ్చిందన్నారు. ప్రస్తుత మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు చొరవతో ఆయన చూపిన ధైర్యంతో ముందుకు వెళ్లి తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. అయితే గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లక్ష్యంతో మళ్లీ తిరిగి ప్రజల ముందుకు రావాలని ప్రజల సేవకులుగా పిప్పిరి గ్రామంలో బహిరంగ సభ ఏర్పాటు చేసి అనుకున్న హామీలను పరిష్కరించే దిశగా నేడు ఆచరణలో పెట్టేందుకు పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. 60 కి పై శాతం అటవీ ప్రాంతం అమాయక ఆదివాసి గిరిజనులు ఉన్న ఈ ప్రాంతం ఏళ్లు గడుస్తున్న ఇంకా వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 1983లో అప్పటి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తర్వాత ఆదిలాబాద్ జిల్లాను అంచలంచలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రజాపాలనను ముందుకు సాగిస్తూ ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 రూపాయలకు గ్యాస్, రైతు భరోసా, మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఇలా అనేక అంశాలతో ముందుకు వెళుతున్నామన్నారు. అయినా కొందరు నేతలు మంచిని ఓర్చుకోలేక లేనిపోని విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుతూ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. అన్నింటిని పక్కనపెట్టి రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆర్థిక అభివృద్ధిని దృష్టి లో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. 220 కోట్లతో బాసర ఆలయ అభివృద్ధి..దక్షిణ భారతదేశంలోని కొలువై ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర సరస్వతి దేవాలయానికి అనేక విధాలుగా అభివృద్ధి అవసరమని గమనించి కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు 220 కోట్ల రూపా యలతో ఆలయ విస్తరణతో పాటు అనేక మౌలిక సదుపాయాల కోసం భూమి పూజ చేసుకోవడం జరిగిం దన్నారు. ఇంకా అనేక సౌకర్యాలు అలాగే ఉన్నాయని వాటి అంచనా వేసి త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ప్రారంభించకపోవడం జరుగుతుందని అందుకు కూడా నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే అర్హులైన ప్రతి పేదవారిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి 5400 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఇల్లు నిర్మించుకుంటున్న వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని గుర్తు చేశారు ఇంకా ఆధారంగా ఆయా నియోజకవర్గాలలోని శాసనసభ్యుల కోరిక మేరకు ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని వాటిని కూడా సకాలంలోనే పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకుంటామని అన్నారు.



**ప్రాజెక్టుల అభివృద్ధికి నిధులు...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అనేక ప్రాజెక్టులు ఆదరణకు నోచుకోలేకపోయి ఉన్నాయని వాటన్నింటిని అభివృద్ధి చేయాలనే గతంలోనే స్థానికంగా ఉన్నటువంటి ఎంపీ ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకురాగా వాటిని ఆచరణలో పెట్టి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్ళేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఇందులో భాగంగా 1238 కోట్లతో అన్ని విధాలుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టే పనులకు శిలాఫలకాలను ఏర్పాటు చేసే ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. స్థానిక శాసనసభ్యులు, ఎంపీ లు కోరినట్లుగా మత్తుకు బానిస అవుతున్న గ్రామంలోని ప్రతిభగల క్రీడాకారులను తీర్చేదిద్దేందుకు క్రీడా మైదానాలను ఏర్పాటు చేసేందుకు హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన అంచనా రిపోర్టును వెంట వెంటనే తయారు చేయాలని క్రీడామైదానాలతో పాటు క్రీడా కళాశాలలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆదేశాలు జారీ చేశారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

**పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 6:**బడుగు, బలహీన, అణగారిన వర్గాల ఆశాకిరణం జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు.స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశ మాజీ ఉ ప ప్రధాన మంత్రి దివంగత బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆదివారం పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ బస్టాండ్ వద్ద వద్ద గల జగ్జీవన్ విగ్రహానికి కొత్వాల తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశంలో సమ సమాజ స్థాపన కోసం జగ్జీవన్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలోని బడుగు వర్గాల ప్రజలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా సముచిత స్థానం లభించినప్పుడే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం



వెంకన్న, కార్పొరేటర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర రావు, మహీపతి రామలింగం, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, నాయకులు గద్దల రమేష్, కొత్తపల్లి సోమయ్య, షేక్ బాషా, పైడిపల్లి మహేష్, వుండేటి శాంతి వర్ధన్, చింతా నాగరాజు, బండి నాగరాజు, దేవి లాల్, కొమ్రరాజు విజయ్, వుండేటి ఏసుపాదం, కార్పొరేటర్లు కొత్వాల విమల దేవి, సీరపు సుగుణ, దంతేబోయిన నరేష్, నూకల సరితా, హోలీ శ్రీను, డాక్టర్ బి ఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత

**- అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి....**

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ:**జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా (286) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని,అదే విధంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వాటిని వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.ఇందులో కొన్ని దరఖాస్తులు ఇలా ఉ న్నాయి.. గిర్నిగడ్డ జనగామ ప్రాంతానికిచెందిన దైదా స్వప్న నేను చాలా నిరుపేద కుటుంబశీ,నా భర్త మరణించినారు,నేను పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు పురాతన ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉ న్నది కావున నాకు ఇందిరమ్మ పథకం క్రింద ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు కోరినారు.గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ,లింగాల గణపురం మండలం, జనగామ జిల్లా గ్రామ



రైతులు ఈ సీజన్లో కూడా పీఏసీఎస్ కళ్లెం ద్వారానే గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించగా,ఆ గ్రామంలో పిఎసిఎస్ కళ్లెం వారి ద్వారా అనుమతినిచ్చి కొనుగోలు కేంద్రం ప్రారంభించగలరని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.జీడికల్ గ్రామం లింగాల గణపురం మండలం జనగామ జిల్లా నివాసి కొండబోయిన శోభ భర్త దశరథ ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్నాను నాకు,ఏలాంటి భూములు లేవు ప్రస్తుతం నేను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాను, కావున దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ విన్నవించారు.ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షోలోన్,ఆర్డీఓ (స్టేషన్ఘన్పూర్) వెంకన్న,డీఆర్డీఓ వసంత, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపింగ్ చేసిన రవాణా చేసిన కఠిన చర్యలు

**- తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్**

**- గుర్తురు గ్రామ శివారుణ అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపును సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు**

**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్):** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసిన అక్రమంగా ఇసుకను నిలువజేసిన కఠిన చర్యలు తప్పవని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని గుర్తురు గ్రామ శివారులో 30 ట్రాక్టర్ల ఇసుకను గుర్తు తెలియని వ్యక్తులు డంపు చేయగా స్థానిక రెవెన్యూ అధికారులకు సమాచారం అందగా రెవెన్యూ ఇన్స్పెక్టర్, జిపి సిబ్బంది డంపు చేసి ఉన్న ఇసుక స్థావరాల వద్దకు వెళ్లి ఇసుకను రెవెన్యూ ఇన్స్పెక్టర్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ నజీముద్దీన్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మార్వో ఆదేశాల మేరకు గుర్తురు గ్రామ శివారులో ఇసుక డంపు



చేశారనే పక్కా సమాచారంతో సందర్శించి తనిఖీ చేయగా 40 నుండి 50 ట్రాక్టర్ల వరకు ఇసుక నిల్వ చేయడం జరిగిందని తెలుపుతూ అట్టి ఇసుకను సీజ్ చేసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గడీల శ్రీనివాస్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసిన డంపింగ్ చేసిన సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇది రాజకీయ సభ కాదు ప్రజలతో ఏర్పరచుకున్న బంధం..

**- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిజం చేస్తాం..**

**- పిప్పిరి ప్రజాపాలన సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..**




**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 06**:ఇది రాజకీయ సభ కాదని గత మూడేళ్ల క్రితం తాను పాదయాత్ర చేపట్లేదు ద్వారా ఏర్పరచుకున్న అనుబంధంతో ఏర్పాటు చేసిన సభ అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 1238 కోట్లతో ఆదిలాబాద్ జిల్లాలోని బజార్హత్నూర్ మండలంలో గల పిప్పిరి గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రజా పాలనలో భాగంగా సీఎం సభలో ఆయన మాట్లాడారు అనుకున్నట్లుగానే ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. గడచిన పదేళ్లలో అధికారంలో ఉన్న పాలకులు చేసిన నిర్లక్ష్యం వల్ల వెనుకబడిన జిల్లాగా పేరేందిన ఆదిలాబాద్ జిల్లా లోని అనేక మారుమూల ప్రాంతాలు పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిసిసి అధ్యక్షుడిగా ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సీఎల్పీ లీడర్గా తాను ఫిబ్రవరి నుంచి పాదయాత్ర చేపట్టగా సీఎం రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి నుంచి దళిత గిరిజన దండోరా చేపట్టి అధికారంలోకి రావడం జరిగింది అన్నారు. అప్పుడు ఇచ్చిన హామీ లను నెరవేర్చాలని లక్ష్యంతో ప్రజలకు ఏదైనా చేయాలని సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ఈ సభను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. చే మా అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తూనే ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న ఏకైక ప్రజాపాలన ప్రభుత్వం



తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘనత దక్కుతుందని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం కింద 300 కోట్ల సార్లు మహిళలు ప్రయాణం చేయగా పదివేల కోట్ల రూపాయలు ఆర్టీసీకి ప్రభుత్వం డబ్బు చెల్లించిందని తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజా పాలనలోని ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రాబోయే రోజుల్లోనూ ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి అనేక సంక్షేమ అభివృద్ధి పాలాలను చేపట్టడం జరుగుతుందని ప్రజలు రాబోయే రోజుల్లోనూ పార్టీని ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. స్థానిక నేతలు కోరినట్లుగా ఇరిగేషన్ ప్రాజెక్టులు అయితేనేమి తాగునీరు సాగునీరు సమస్యలను క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సిద్ధంగా ఉ ందని తెలిపారు. నమ్ముకున్న ప్రజలకు మంచి చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ మంత్రులు ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సభలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, యువజన కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం. --ప్రజాదివాస్లో జిల్లా ఎస్పీ



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 6.**భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 18 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని త్వరితగతిన పరిష్కరిసు _న్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**అడవిదేవులపల్లి ఏప్రిల్ 06 ప్రజా దర్బార్:**సీఎంఆర్ఎఫ్ నిరుపేద కుటుంబాలకు వరమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అడవిదేవులపల్లి మండలానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిది ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. రమాబాత్ ముని 35 వేలు,కుర్ర రవితేజ 27 వేలు,మూడవత్ హనుమ 29 వేలు,గంగుల కృష్ణ 60 వేలు,రమావత్ హనుమ 27 వేలు,కుర్ర సైది 17 వేలు,పేర్ల ఐతం రాజు 20 వేల 500 వందలు, రామావత్ సుశీల లకు 22 వేల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రామావత్ బాలు నాయక్,మండల నాయకులు బండి నాగేశ్వరరావు,మేరావత్ లాలు,మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరాంజనేయులు,కుర్ర



అశోక్ నాయక్,వార్డు మెంబర్ వీరబోయిన వెంకటేశ్వర్లు,అన్నేబోయిన మల్లి,పేర్ల గంగరాజు,గడ్డం సైదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మూడు ఆటోలలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా.. 18 క్వింటాళ్లు పట్టివేత, ముగ్గురికి రిమాండ్.

**ప్రజాదర్బార్ న్యూస్ ఏప్రిల్ 06 :** కాగజ్నగర్లో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. స్థానికంగా సేకరించిన బియ్యాన్ని మహారాష్ట్రకు తరలిస్తున్న సమయంలో పోలీసులు దాడి చేసి భారీగా బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మూడు ఆటోలలో తరలిస్తున్న మొత్తం 18 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు.పక్కా సమాచారంతో కాగజ్నగర్ టౌన్ పోలీసులు ఆదివారం సాయంత్రం దాడి నిర్వహించింది, అక్రమంగా తరలిస్తున్న ఆటోలను అడ్డుకుని తనిఖీ చేయగా బియ్యం సంచులు బయటపడ్డాయి. విచారణలో కార్డు దారుల నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి, ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.ఈ కేసులో సయ్యద్ సికిందర్ అలీ, షేక్ ఖాజా మోహినుద్దీన్, షేక్ ఆరిఫ్లను నిందితులుగా గుర్తించి కేసు నమోదు చేశారు. నిందితులు కాగజ్నగర్ ప్రాంతంలోనే ఉండి ఈ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన బియ్యం, మూడు ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. సోమవారం నిందితులను కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారు. తదుపరి విచారణ కొనసాగుతోంది.ఈ సందర్భంగా కాగజ్ నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ మాట్లాడుతూ పీడీఎస్ బియ్యం దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

# గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం

### -యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహించడం
### -ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం
### -సేవా కార్యక్రమాల విస్తరణ

**షాబాద్ ఏప్రిల్ 6 (ప్రజాదర్బార్):**-భారతీయ జనతా పార్టీ47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ నమస్కారం.నేడు భారతీయ జనతా పార్టీ47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రం మల్లారెడ్డి గూడ గేట్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మద్దూరి మాణయ్య మాట్లాడుతూ బీజేపీ "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్" అనే సూత్రాలతో ముందుకు సాగుతున్న పార్టీ అని తెలిపారు. బీజేపీ అంటే ప్రజల విశ్వాసం, సేవ, సమాజ సాధికారత, నవభారత నిర్మాణానికి ప్రతీక అని పేర్కొన్నారు.మల్లారెడ్డి గూడ గేట్ వద్ద ప్రధానంగా జెండా ఆవిష్కరణమండలంలోని పలు గ్రామాల్లో పార్టీ జెండాతో ర్యాలీలు, నినాదాలుకార్య కర్తల్లో ఉత్సాహం, ఐక్యత ప్రదర్శించారు.నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో బీజేపీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల పేద ప్రజలకు లబ్ధి చేకూరుత ోందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత వంటి అంశాల్లో పార్టీ కట్టుబడి పనిచేస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ రాము, భారతీయ జనతా పార్టీమండల అధ్యక్షుడు దాదె మహేష్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో మార్పు తీసుకురావడంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రపరిచారు. పేదలకు ఆహార పంపిణీ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జక్కని శేఖర్, ఉపేందర్ రెడ్డి, దళిత మోర్చా మండల అధ్యక్షులు మహేందర్, కృష్ణ చారి, మల్లికార్జున్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దయాకర్, సందీప్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కుమ్మరిగూడ జెండా కార్యక్రమంబూతు అధ్యక్షులు1 కుమ్మరి చంద్రశేఖర్ బూతు అధ్యక్షులు2 పెద్దేటి రవీందర్ వెంకట్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, అనిల్ ,పైలయ్య, పవన్, నందు, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతంయువతను రాజకీయాల్లోకి ప్రోత్సపి ంచడంప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంసేవా కార్యక్రమాల విస్తరణఈ వేడుకలు పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను, కార్యకర్తల ఐక్యతను ప్రతిబింబించాయని నాయకులు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతామని స్పష్టం చేశారు.



## లక్ష్యసాధనకు కృషి, క్రమశిక్షణ కీలకం




**చేవెళ్ల, ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్ ):**కష్టంగా కాకుండా ఇష్టంతో చదివితేనే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని పామేన సమీపంలోని సంస్కృతి స్కూల్‌లో నిర్వహించిన కలకృతి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు శైలజ, కల్యాణి, మనీషాతో కలిసి విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేసి సత్కరించారు.విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి, క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని, ఆసక్తితో చదివితేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని సూచించారు. పాఠశాల దశలోనే బలమైన పునాది ఏర్పడితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడం సులభమవుతుందని వివరించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో డైరెక్టర్లు శశిపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నిరంజన్, ప్రిన్సిపాల్ రెహానా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీనిధి మహిళ రుణాల్లో పెద్ద ఎత్తున గోల్‌మాల్..

### - ఒక్క గ్రామంలోనే అక్షరాల రూ. 90 లక్షల తారుమారు
### - మండల వ్యాప్తంగా ఇంకా ఎన్ని కోట్ల అక్రమాలు జరిగాయో...



**చింతలపాలెం ప్రజాదర్బార్**చింతలపాలెం మండల పరిధిలోనీ గుడిమల్కాపురం గ్రామంలో శ్రీనిధి రుణాల చెల్లింపుల్లో భారీ అక్రమాలకు పాల్పడిన ఘటన వెలుగుచూసింది.గత కొంతకాలంగా సభ్యులు చెల్లిస్తున్న వాయిదా డబ్బులు శ్రీనిధి ఖాతాల్లో జమకాకపోవడంతో సుమారు 90 లక్షల రూపాయల మేర బకాయిలు (ఓవర్ డ్యూ) ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇదేవిధంగా మండల వ్యాప్తంగా పరిశీలిస్తే ఎన్నికోట్ల అక్రమాలు జరిగాయా అని ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు.ఎన్ని సంఘాలు.. ఎవరి పరిధిలోకి. .మల్కాపురం గ్రామంలో మొత్తం 53 సంఘాలు ఉండగా, ఇద్దరు వీవోల పరిధిలో 510 మంది సభ్యులు ఉన్నారు. 2021 నుండి లబ్ధిదారులు ప్రతి నెలా చెల్లిస్తున్న అసలు, వడ్డీ సక్రమంగా జమ కావడం లేదని సోషల్ ఆడిట్ అధికారులు అనిల్, రమేష్ నిర్వహించిన తనిఖీల్లో తేలింది. వీవో ధనలక్ష్మి పరిధిలో 30 లక్షలు, వీవో బేబీ రాణి పరిధిలో 60 లక్షల రూపాయల చొప్పున మొత్తం 90 లక్షల రూపాయల బకాయిలు ఉన్నట్లు రికార్డులు చూపిస్తున్నాయి. వీవోల వివరణ:-దీనిపై అధికారులు వీవోలను నిలదీయగా, గతంలో కొందరు సభ్యులు బాకీ పడ్డారని, వారి ఖాతాలను పునరుద్ధరించే క్రమంలో రెగ్యులర్ గా కట్టే సభ్యుల అమౌంట్‌ను పాత బాకీదారుల ఖాతాల్లోకి మళ్లించామని వింత సమాధానం ఇచ్చారు. ఈ తారుమారు వల్లే ప్రస్తుతం భారీ స్థాయిలో ఓవర్ డ్యూ కనిపిస్తోందని వారు అంగీకరించారు.మరోవైపు లబ్ధిదారులు ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "మేము కట్టవలసిన వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. అధికారుల పొరపాట్ల వల్ల లేదా నిధుల మళ్లింపు వల్ల మాకు సంబంధం లేని బాకీని మాపై నెట్టడం అన్యాయం" అని గ్రామ సభలో మొరపెట్టుకున్నారు. తాము శ్రీనిధికి ఎటువంటి బాకీ లేమని వారు స్పష్టం చేశారు. ఈ వివాదంపై నిర్వహించిన గ్రామ సభలో అధికారులు వీవోలను హెచ్చరించారు. దీంతో స్పందించిన వీవోలు, పెండింగ్‌లో ఉన్న 90 లక్షల రూపాయలను రెండు నెలల వ్యవధిలో సభ్యుల ద్వారా లేదా తామే వ్యక్తిగతంగానైనా చెల్లిస్తామని అధికారులకు హామీ ఇచ్చారు. ఇంత పెద్ద మొత్తంలో నిధుల మళ్లింపు జరగడంపై ఉన్నతాధికారులు లోతైన విచారణ జరపాలని గ్రామస్థులు కోరుతున్నారు. కొంతమంది పూర్తి సమాచారం మేరకు ఆడిట్ అధికారులకు ఫోన్ చేస్తున్న స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం శేషయ్య, సిసి స్వరూప, అసిస్టెంట్ మేనేజర్ లలిత, ఎస్ఆర్పి మౌనిక గ్రామ సర్పంచ్ నరసమ్మ, ఉప సర్పంచ్,శ్రీనిధి పొదుపు సంఘాల లీడర్లు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలిసి, మెలిసి స్నేహ భావంతో మెలగాలి

### - కొత్తూరు సిఐ నరసయ్య
### - వైయం తండాలో అవగాహన సదస్సు

**కొత్తూరు, ఏప్రిల్ 06 (ప్రజా దర్బార్):**కక్షలు వీడి కలిసి, మెలిసి స్నేహభావంతో మెలిగి చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయాలని కొత్తూరు సిఐ నరసయ్య అన్నారు. మండలంలోని వై.యం తండాలో సోమవారం ఆయన ప్రజలతో సమావేశమై చట్టాల పట్ల అవగాహన కల్పించారు. కుట్రలు కుతంత్రాలు వీడి ప్రతి ఒక్కరు కలిసిమెలిసి జీవించాలని అన్నారు. పుకార్లు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవద్దని సూచించారు. గొడవల వల్ల మీ పిల్లల జీవితాలు నాశనం అవుతాయని చెప్పారు. ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరాపడాల్సింది పోయి గొడవలు పెట్టుకుని జైలు పాలు కావద్దని అన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మద్యానికి దూరంగా ఉండాలని విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరిపిన వారి పట్ల కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవింద నాయక్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన జీవన విధానంతో దీర్ఘాయువును పొందవచ్చు

### - జిల్లా కలెక్టర్ హైమావతి






**సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్):**ఆరోగ్యవంతమైన జీవన విధానంను పాటించడం ద్వారా దీర్ఘాయువును పొందవచ్చని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం నుండి వారం రోజుల పాటు నిర్వహించనున్న హెల్త్ వీక్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే కార్యక్రమం నిర్వహించి ఈట్ రైట్ అనే నినాదంతో ఆరోగ్యవంతమైన ఆహారం తినడంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను సందర్శించి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని రుచి చూశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి మొదటివారం పరిశుభ్రత, పచ్చదనంపై కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఏప్రిల్ 2న గ్రామసభలు, మున్సిపల్ వార్డు సభలు నిర్వహించడం జరిగిందని, ఏప్రిల్ 16న మండల సభ, తర్వాత నియోజకవర్గం స్థాయి సభ, జిల్లా స్థాయి సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ హెల్త్ విక్ లో అవగాహ పెంచుకొని, మితాహారం, పౌష్టికాహారం తీసుకోవాలనీ. యోగ, వ్యాయామం చేయాలని విద్యార్థులకు సూచించారు. డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ..అధికంగా ఉప్పు, నూనె, చెక్కర తినడం వలన ఊబకాయం, గుండెజబ్బులు, డయాబెటిస్ వ్యాధులు వస్తున్నాయని , జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండి సీజనల్ పండ్లు, కూరగాయలు తినాలని, ఏదైనా తినుబండారాలు తీసుకున్నప్పుడు వాటిపై ఎక్స్పైరీ డేట్ ను చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎంబిబిఎస్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోర్టర్ డ్రైవర్స్ పార్ట్నర్. ఓనర్స్ డ్రైవర్స్ సమ్మెకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన,



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,6,** పోర్టర్ డ్రైవర్స్. పార్ట్నర్ ఓనర్స్ డ్రైవర్స్ సమ్మెకు మద్దతుగా జీడిమెట్ల డిపో దగ్గర సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకా నీలక్ష్మణ్. పోర్టర్ డ్రైవర్ ఓనర్స్ యూనియన్ నాయకులు ఎండి, సాజిద్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 30 వేలమంది పోర్టర్ పోర్టర్ డ్రైవర్లసమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు పోర్టర్ కమిటీ ఆధ్వర్యంలో మోటర్ ట్రాన్స్పోర్ట్ గైడెన్స్ యాక్ట్ నిబంధనలు అమలు చేయాలని, కిరాయి రేట్లు పెంచాలని పోర్టర్ ఆన్లైన్ యాప్. కమిషన్ 5% నుండి 9% వరకు తీసుకోవాలని కోరుతూ 16 డిమాండ్లతో పోర్టర్ ఆన్లైన్ యాప్ మేనేజ్మెంట్ కు మార్చి 5 న నోటీసు ఇచ్చిన ఈరోజు వరకు సమస్యల పరిష్కారం చూపడంలో పోర్టల్ మేనేజ్మెంట్ పూర్తిగా విఫలమైందని అందుకే నేటి నుండి సమ్మెలోకి వెళ్లడం జరిగిందని ఈ సమ్మెకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా పోర్టల్ యాజమాన్యంతో మాట్లాడి 30 వేల మంది పోస్టర్ పార్ట్నర్ యాప్ డ్రైవర్ ల సమస్య పరిష్కారంలో భాగస్వామ్యం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పసుల అంజయ్య తిమ్మప్ప వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం


**బూర్గంపహాడ్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 6**సారపాక ప్రధాన కూడలి నందు మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు ఏనుగు వెంకట్ రెడ్డి, జెండా ను ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ ప్రస్థానం గురించి వారు మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి ఈ రోజున దేశంలో అన్ని రాష్ట్రాల్లో విస్తరించి అనేక రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ భాగస్వామ్యం తో పరిపాలన చేస్తూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ పరిపాలన కొనసాగుతుంది అని అన్నారు. అదేవిధంగా నరేంద్ర మోడీ మంచి పరిపాలన చేస్తూ ప్రపంచ దేశాలలో ప్రజాదరణ పొందిన ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ మాత్రమే అని కొనియాడారు రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని డబల్ ఇంజన్ సర్కార్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి కార్యకర్త సమయం ఇచ్చి పార్టీకి కష్టపడి పని చేస్తే తెలంగాణలో భారతీయ జనతా పార్టీనిఅధికారంలోకి తీసుకురావడం సులభం అని అన్నారు. అందుగ్గాను ప్రతి నాయకుడు కార్యకర్త భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో చుక్కపల్లి బాలాజీ, కేసగాని శ్రీనివాస్ గౌడ్, గద్దం సతీష్, దుప్పటి సురేష్, వెలిశెట్టి రామారావు, కేసు పక్క శ్రీనివాస్, జక్కం సత్యనారాయణ, యాదవుల గోవర్ధన్, కార్యకర్తలు నరేంద్ర మోడీ, అభిమానులు పాల్గొని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేశారు.




## ఎండలు తీవ్ర స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - డాక్టర్ హేమరాజ్ సింగ్


**దుబ్బాక ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్)**గత వారం రోజులుగా ఎండలు తీవ్ర స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్ర స్థాయిలో మారడం తో ప్రజలు అవుసరం అయితే తప్పు బయటకు రాకూడదని, వృద్ధులు, చిన్నారులు జాగ్రత్త గా ఉండాలని బయటకు ఉదయం 10గంటల లోపల సాయంత్రం 6గంటల తరువాత వెళ్లాలని. ఎండాకాలం లో కాటన్ దుస్తువులు ధరించాలని ఎక్కువగా నీరు, కొబ్బరి బొండాలు తాగాలన్నారు. వడదేబ్బ తగిలే ఛాన్స్ ఎక్కువ ఉన్నందున జాగ్రత్తలు తప్పనిసరి అని ఎండ సమయంలో అత్యవసరశీగా బయటకు వెళితే గొడుగు తీసుకెళ్లాలని, వడదెబ్బ లక్షణాలు, జ్వరం, తీవ్ర నెత్తినొప్పి, వాంతులు, విరోచనాలు, నొప్పులు ఉంటాయని. అలాంటివి ఎవరికీ ఉన్న తొందరగా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స తీసుకోవాలని కోరారు.



## హాలియా మున్సిపల్ సంఘం ఆధ్వర్యంలో 2కె రన్

### -శ్రీ తులసి హాస్పిటల్ సౌజన్యంతో
### ఉచిత వైద్య శిబిరం

**హాలియా (ప్రతినిధి) ఏప్రిల్ 06(ప్రజాదర్బార్):**-ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హాలియా పట్టణం లో నేడు మంగళవారం ఉదయం 07:30 ని,, లకు హాలియా పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2కె రన్, అదేవిదంగా శ్రీ తులసి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని హాలియా మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో హాలియా పట్టణ పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.2కె రన్ శ్రీ తులసి హాస్పిటల్ సాగర్ రోడ్ నుండి ప్రారంభమై మున్సిపల్ ఆఫీస్ వరకు కొనసాగుతుందని అన్నారు. అదేవిదంగా మున్సిపల్ ఆఫీస్ లో ఉదయం 9:00 గంటలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. వైద్య శిబిరంలో అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొంటారని, జనరల్ ఫిజీషియన్ గుండె మరియు డయాబిటిస్, ఎముకల స్పెషలిస్ట్ లు వస్తున్నారు కావున ప్రజలు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.



## రైతులకు అమ్మే ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలి

**మిర్యాలగూడ ఏప్రిల్ 6 (ప్రజా దర్బార్):**-రైతులకు ఇబ్బంది లేకుండా మద్దతు ధర ఇవ్వాలి జిల్లా కలెక్టర్ జిల్లాలో రైతులు అమ్మే ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ రైస్ మిల్లు ఓనర్లను ఆదేశించారు.సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని మహాతేజ రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గన్ని బ్యాగుల నిల్వ కథలను బియ్యం నిల్వలను పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే దిగుమతి చేసుకొని కొనుగోలు చేయాలని మిల్లర్లకు చెప్పారు రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మిల్లర్లు అందరూ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కోరారు .ప్రతి కొనుగోలు కేంద్రానికి రెండు నుండి మూడు మిల్లులను అనుసంధానం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.ఈ సీజన్ ముగిసే వరకు మిల్లర్లు కలిసికట్టుగా పనిచేసే ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన తెలిపారు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మాలెంపాటి జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్ డిఎం రామ్ పతి నాయక్ ,రైస్ మిల్లర్స్ బండారు కుశలయ్య, గౌర శ్రీనివాస్, శ్రీరామ్ బాబి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# హెల్త్ వీక్ ప్రారంభం

### -ఫుడ్ సేఫ్టీపై దృష్టి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 6:** 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో హెల్త్ వీక్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.అందులో భాగంగా సోమవారం "ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే" నిర్వహించారు.కలెక్టరేట్‌లో నిర్వహించిన శిక్షణలో బీసీ,ఎస్టీ హాస్టళ్ల వంట సిబ్బంది,వార్డెన్ లు,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పిల్లలకు నాణ్యమైన,పరిశుభ్రమైన ఆహారం అందించాలని,ఫుడ్ పాయిజనింగ్ నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సమతుల్య ఆహారం ఆరోగ్యానికి కీలకమని,ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండి పండ్లు,కూరగాయలు,ధాన్యాలను తీసుకోవాలని తెలిపారు.భువనగిరి గంజ్‌లో "ఈట్ రైట్" రిజిస్ట్రేషన్ మేళా




నిర్వహించగా,ఎయిమ్స్ బీబీనగర్,స్వర్ణగిరి దేవస్థానం ఫుడ్ హ్యాండ్లర్లకు ఆహార భద్రత శిక్షణ మరియు ధృవీకరణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి,జడ్పీ సీఈఓ శోభారా ణి,గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా వైద్యాధికారి మనోహం్,జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు,డీసీఓమాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 6:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అనురాగ్ జయంతి స్పష్టం చేశారు.సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై మొత్తం 57 దరఖాస్తులు స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు చెందినవి 35,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 8,ఉపాధి శాఖ 2,మున్సిపల్ శాఖ 2,పంచాయతీ శాఖ 2,విద్యాశాఖ,రోడ్లు భవనాలు,నీటిపారుదల శాఖ, దేవాదాయ,ఆర్టీసి,చేనేత,నేషనల్ హైవే,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శాఖలకు ఒక్కో దరఖాస్తు చొప్పున అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ...జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసల కోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి



ప్రాధాన్యమివ్వాలన్నారు.ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని ,తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజే యాలన్నారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి,డిఆర్ ఓ జయమ్మ,జడ్పి సీఈఓ శోభారాణి,గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నల్గొండలో 11న 'ఇన్నోవేషన్ పంచాయత్'



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 6:** స్థానిక ఆవిష్కర్తలు,స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించేందుకు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (౧+×జ) ఆధ్వర్యంలో 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని ఈ నెల 11న నిర్వహించనున్నారు.నల్గొండ ఐటీ టవర్‌లో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది.ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో విడుదల చేశారు.నల్గొండ,సూర్యాపేట,యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన ఆవిష్కర్తలు,ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు,స్టార్టప్ వ్యవస్థాపకులు పాల్గొనాలని ఆయన కోరారు.ఆవిష్కరణలకు మార్గదర్శకత్వం,ఐడియా ధృవీకరణ,నమూనా అభివృద్ధి,వ్యాపార విస్తరణ వంటి అంశాలపై నిపుణులతో నేరుగా చర్చించే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తుందని తెలిపారు.అలాగే ప్రభుత్వ పథకాలు,ఇంక్యుబేషన్ సహాయం పొందేందుకు అనుసంధానం కల్పిస్తారు.పాల్గొనదలిచిన వారు క్యూఆర్ కోడ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు

# బాధితులకు భరోసా కల్పించేందుకే కౌన్సిలింగ్ కేంద్రం

### -డీజీపీ శివధర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 6 :**బాధితులకు భరోసా కల్పించేందుకే భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర డీజీపి శివధర్ రెడ్డి అన్నారు.సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని,జిల్లా పోలీస్ కార్యాలయాన్ని లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపి మహేష్ భగవత్ తో కలిసి ఆయన సోమవారం ప్రారంభించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ..లైంగిక వేధింపులు ,అత్యాచారాలు ,గృహహింసర్యాగింగ్, దూషణ వంటివాటికి గురైన బాధితులు ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టులో కేసు నిలబడే విధంగా చేసేందుకే ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.న్యాయవాదులు సహా వ్యక్తిత్వ వికాస నిపుణులు,కౌన్సిలర్లు సహాయ సహకారాలు అందజేయనున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎలాంటి శాంతి భద్రతల




సమస్య లేదని,ప్రశాంత వాతావరణం నెలకొందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..బాధితులు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని,భరోసా కేంద్రం వీరికి అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్,జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంపిణీ ప్రక్రియను పరిశీలించిన ఉప సర్పంచ్ లాహు కుమార్

### - లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు

### - సరైన పరిమాణంలో బియ్యం అందుతున్నదా అన్నదిపై ఆరా

**వాంకిడి ప్రజా దర్బార్ ఏప్రిల్ 6 ఆసిఫాబాద్** జిల్లా వాంకిడి మండలంలోని ఖమన పంచాయతీ పరిధిలోని రేషన్ షాప్ నం. 4 లో మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత బియ్యం పంపిణీ పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ లాహు కుమార్ రేషన్ దుకాణాన్ని సందర్శించి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. లబ్ధిదారులకు బియ్యం సక్రమంగా అందుతున్నదా, ఎలాంటి అవకతవకలు జరుగుతున్నాయా అన్న అంశాలపై ఆయన ఆరా



తీశారు. పంపిణీ సమయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన ఉప సర్పంచ్, వారికి సరైన పరిమాణంలో బియ్యం అందుతున్నదా అని విచారించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చూడటం తమ బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యురాలు సంగీత పాల్గొని పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై బియ్యం స్వీకరించారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ


**హైదరాబాద్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 6:** జర్నలిస్టుల అక్రెడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక తెలిపారు. ఈ ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.రాష్ట్ర స్థాయిలో అందిన దరఖాస్తులను ఈ నెల 10న జరిగే అక్రెడిటేషన్ కమిటీ సమావేశంలో పరిశీలించి,అర్హులైన వారికి కొత్త అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.అర్హులైన జర్నలిస్టులు ఆన్ లైన్‌లో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.ఏప్రిల్ నెలలోనే అక్రెడిటేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు.అలాగే జిల్లా స్థాయిలో కూడా కమిటీలు సమావేశాలు నిర్వహించి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్‌లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలకు చెందిన అర్హులైన జర్నలిస్టులు వెంటనే ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

# ఎస్సారెస్పీ నీళ్లు ఏప్రిల్ నెలాఖరు వరకు ఇవ్వాలి..

### - రైతులకు నోటి కాడకి వచ్చే సమయంలో - నీరు ఇవ్వకుండా నష్టాలపాలు చేయొద్దు

### - కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులకు శాపమ? - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**రైతాంగం పంటలు కాపాడేవిధంగా ఏప్రిల్ నెలాఖరు వరకు ఎస్సారెస్పీ నీళ్లు విడుదల చేయాలని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బి ఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలియచేస్తూ రాస్తారోకో చేశారు.. యాసంగి రైతు భరోసా ఒకేసారి ఇవ్వాలని. రైతుభిమా అమలు చేయాలని డిమాండ్ చేసారు.. మండలంలో కాలువ నీళ్ళను బందు చేయడం వలన దాదాపు ఇరవై శాతం పంటలు నిండు పొట్ట దశలో ఎండిపోయి ప్రమాదం ఉందని. రైతాంగం తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ అధికారులకు తెలియ పరచినప్పటికీ కలెక్టర్ సైతం ఇప్పటివరకు స్పందించ లేదని అన్నారు... స్థానిక ఎమ్మెల్యే సామెల్ కి డిమాండ్ చేస్తున్నాం వెంటనే జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు.. రైతాంగం సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన శాస్తి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో



జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ మండల నాయకులు గుండగాని దుర్గయ్య గాజుల యాదగిరి సర్పంచ్ లు మనోజ్ ఎల్లయ్య. కర్ణాకర్. మాజీ ఎంపీటీసీ నరేష్ నాయక్. మాజీ సర్పంచ్ విరోజీ నాయక్. తడకమళ్ళ రవి కుమార్.నాగమల్లు మహేందర్, భాస్కర్, సైదులు క్రాంతి, జాని.. ధర్మానాయక తునికిలక్ష్మి, బిక్షం.. సూరయ్య, వీరన్న, సాయికిరణ్.. తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 6:**కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టానికి వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో 23, 24, 25 తేదీల్లో నిర్వహించతలపెట్టిన తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు కునుసోతు ధర్మ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని టేకులచెరువులో జరిగిన మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టి వ్యవసాయాన్ని రక్షించడం కోసం ఢిల్లీలో 13 నెలలపాటు మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సమీకరించి పోరాటం చేసి విజయం సాధించామన్నారు. దేశంలో రైతు సంఘం ప్రధానంగా స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర పంటలకు బీమా సౌకర్యం కల్పించేలా డిమాండ్ చేస్తుందన్నారు. త్వరలో జరగనున్న రైతుసంఘం




మహాసభలకు రైతులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సర్పంచ్ బోళ్ల సైదమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, బోళ్ల శ్రీశైలం, కార్యదర్శి కందుకూరి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి పాండవుల రామనాథం, ఉపాధ్యక్షులు కొమరాజు సత్యనారాయణ, సభ్యులు నిమ్మల అప్పారావు, దామోదరరెడ్డి, పుల్లారెడ్డి, బిక్షమయ్య, రాఘవమ్మ పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలపై ఐటీసీ చర్చకు పిలవకపోతే సమ్మెబాట పడతాం...

### -కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్

**బూర్గంపహాడ్ ప్రజాదర్బార్, ఏప్రిల్ 6:**కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్లను ఐటీసీ యాజమాన్యం పరిష్కరించకపోయినా... చర్చలకు పిలవకపోయినా రిలేదీక్షలు కాస్తా సమ్మెకు దారితీస్తాయని...సమస్యలు పరిష్కరించని పక్షంలో త్వరలోనే సమ్మె బాట పడతామని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య, ఎండీ యాకూబ్పాషాలు డిమాండ్ చేశారు. సోమవారం రిలేనిరాహారదీక్షలు 12వ రోజుకు చేరుకోవడంతో జేఏసీ సభ్యులు సింగారపు సతీష్, కోడూరు శ్రీనివాసరావు, సందిపాము బాబు, మేకల శేషమ్మ, పడాల మధు, గూడూరు సత్యవతిలు దీక్షల్లో పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ రెండు వారాలుగా రిలేనిరాహారదీక్షలు చేస్తున్నా ఐటీసీ యాజమాన్యానికి




చీమకుట్టినట్లు కూడా లేదని, కార్మికులన్నా... కార్మిక సమస్యలన్నా అంత చులకనా అంటూ ఐటీసీ తీరుపై మండిపడ్డారు. తక్షణమే 13వ వేతన ఒప్పంద కాలంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించి జేఏసీతో 14వ వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. ఐటీసీ కాంట్రాక్టు సమస్యలపై చర్చలకు పిలవని పక్షంలో త్వరలోనే సమ్మెబాటపడతామని హెచ్చరించారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలన

**మిర్యాలగూడ ఏప్రిల్ 6 (ప్రజా దర్బార్):**-మిర్యాలగూడలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ సోమవారం పరిశీలించారు. మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేసి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పురోగతిని ఎమ్మెల్యే కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా ఇళ్లలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించారు తాగునీటి సరఫరా విద్యుత్ ప్లంబింగ్ టాయిలెట్లు కిచెన్ ఏర్పాట్లు రోడ్లు డ్రైనేజీ వంటి అన్ని మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో ఎటువంటి రాజీ పడకూడదని, పనులు వేగవంతం చేయాలని సూచించారు ఇళ్లన్నీ సిద్ధం చేసి ఈ నెల చివరి నాటికి




లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మాలెంపాటి జిల్లా గృహ నిర్మాణం పిడి రాజ్ కుమార్ ,తహసిల్దార్ శ్రీనివాస్ ,మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని చిదిమేసిన లారీ

### - లారీ చిన్నారి పాలిట మృత్యు శకటముగా మారింది

**ప్రజా దర్బార్ ఏప్రిల్ 6 కొడంగల్ :** - పాఠశాలకు వెళ్లేందుకు ఆ చిన్నారి ఉత్సాహంతో ఉదయమే లేచి పాఠశాలకు వెళ్లేందుకు పెంచుకున్న తల్లితో కలిసి బయలుదేరింది, అప్పటివరకు కండ్లేదుటే చిట్టి పొట్టి మాటలు, అల్లరి చేస్తూ తిరిగిన చిన్నారి లారీ రూపంలో వచ్చిన మృత్యువు ఆ చిన్నారిని చిదిమేసి కానరాని లోకానికి చేర్చింది, కళ్ళ ఎదుట బిడ్డ లారీ చక్రాల కింద పడి చిద్రమై ప్రాణాలు వదలడం చూసిన తల్లి దిక్కులు పిక్కటిల్లేలా రోదించింది, ఈ ఘటన కోడంగల్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా సోమవారం ఉదయం చోటు చేసుకుంది, ఎస్సై జివి. సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కోడంగల్ పట్టణంలోని కార్గిల్ కాలనీకి చెందిన రెహానా బేగం (50) చాంద్ పాషా దంపతులకు సంతానం లేకపోవడంతో అయేషా (5) అనే అమ్మా యిని దత్తత తీసుకొన్నారు, చిన్నారి అయేషా కొడంగల్ పట్టణంలోని అల్మాస్ పాఠశాలలో ఎల్ కేజీ చదువు తోంది, రోజు మాదిరిగా పెంచుకున్న తల్లి రెహానా బేగంతో కలిసి చిన్నారి అయేషా పాఠశాలకు వెళ్తున్న క్రమంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రావులపల్లి నుండి పరిగి వెళ్తున్న కే ఏ 32 ఏ ఏ 1607 నెంబర్ గల లారీ డ్రైవర్ సిద్ధప్ప అజాగ్రత్తగా నడుపుతూ చిన్నారిని ఢీ కొట్టడంతో



చిద్రమైనఅయేషా అక్కడికక్కడే మృతి చెందింది, రెహనా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 6:**అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు బూర్గంపహాడ్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని కిన్నెరసాని వాగు నుంచి ఇసుక లోడ్ చేసుకుని వస్తున్న ట్రాక్టర్లు కొల్లు సమీపంలో ఎస్సై సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు తహశీల్దార్ కార్యాలయానికి అప్పగించినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీఉసకుంటామని హెచ్చరించారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com